ప్రజాశక్తి

శుక్రవారం 1 డిసెంబర్ 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

'ప్రకాశం'లో 36 మండలాలను

కరువు మండలాలుగా ప్రకటించాలి


సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో దాదాపు 400 మండలాల్లో కరువు తీవ్రంగా ఉందని.. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో 36 మండలాలను కరువు మండలాలుగా గుర్తించి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలు అందించి.. వారిని ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా, ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. కరువు ప్రాంతాలకు నీరు పంపేందుకు న్యాయంగా ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నీటి వాటాపై ముఖ్యమంత్రి జగన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నాగార్జునసాగర్ వద్ద తెలంగాణ, ఆంధ్ర పోలీసుల మధ్య జరుగుతున్న ఘర్షణను వెంటనే కట్టడి చేయాలన్నారు. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లను బలవంతంగా పెట్టడానికి జగన్ ప్రభుత్వం పూనుకుంటుందని, ఈ చర్యతో రైతాంగానికి ▶ 2లో

ఓటర్ల జాబితాలపై సందిగ్ధం

- జాబితాల్లో అక్రమాలపై టిడిపి దృష్టి
- తొలగింపులపై నిర్ణయం
  తీసుకోలేకపోతున్న అధికారులు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఓటర్ల జాబితాలపై ఇప్పటికీ సందిగ్ధం కొనసాగుతోంది. భారీగా ఓట్లను తొలగించేందుకు వైసిపి నేతలు పలు నియోజకవర్గాల్లో అధికారులపై ఒత్తిళ్లు చేస్తూనే ఉన్నారనే చర్చ సాగుతోంది. పర్చూరు నియోజకవర్గంలో అధికారులపై వేటు పడటంతో వెనుకాముందూ ఆలోచిస్తున్నారు. ఓటర్ల జాబితాలే ఎన్నికల్లో కీలకం. వాటిని సక్రమంగా తయారుచేయకపోతే ఎన్నో గొడవలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. అయితే అధికార యంత్రాంగం ఈ విషయంలో ఎంతో పారదర్శకంగా వ్యవహరించాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో సిబ్బంది చర్యలు విమర్శలకు తావిస్తున్నాయి.

వైసిపి బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లోనే ఎక్కువగా ఇలాంటి వ్యవహారాలు నడుస్తున్నాయి. ఎన్నికల సంఘానికి పిర్యాదులు కూడా వెళ్లాయి. దీంతో తొలగింపులపై సందిగ్ధం నడుస్తోంది. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించాలని పలు నియోజకవర్గాల్లో భారీగానే దరఖాస్తులు పెట్టించారు. ఇదంతా అధికారపార్టీ నుంచే జరిగిందనే ఆరోపణలూ ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే కొందరు బిఎల్‌ఒలపైనా వేటు పడింది. ఇటీవల విడుదలైన జాబితాలు పార్టీలకు చేరాయి. వాటిని ఇప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ నేతలు ఇదే పనిలో ఉన్నారు. జాబితాలను పట్టుకొని ఇళ్లకు తిరుగుతున్నారు. తొలగింపులపైనా నిఘా పెట్టారు. ఎక్కడైనా అధికారులు తప్పిదాలు చేస్తే వారిపై వెంటనే ఎన్నికల సంఘానికి ఆధారాలతో సహా ఫిర్యాదులు చేయాలని పార్టీ నుంచి ఎమ్మెల్యేలకు, ఇన్‌ఛార్జిలకు ఆదేశాలు అందాయి. ఓటర్ల జాబితాలపై సీరియస్‌గా దృష్టి సారించాలని ఆయన దిశానిర్దేశం చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలతో పాటు ఓటర్ల జాబితాలపై ఎక్కువ దృష్టి పెట్టి అర్హులకు ఓట్లు పోకుండా చూడాలని భావిస్తున్నారు. పార్టీకి అనుకూలంగా ఉన్నారని భావించి ఎక్కడైనా తొలగిస్తే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసేందుకు అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసుకోవాలని చంద్రబాబు నేతలకు సూచించారు. తెలుగుదేశం గెలిచిన నియోజకవర్గాల్లోనే వైసిపి నేతలు ఎక్కువగా తొలగింపులకు దరఖాస్తులు పెట్టించారు. ఇప్పుడు వీటిపై విచారణ చేపట్టినా సరైన సమాచారం రావడం లేదనే చర్చ సాగుతోంది. ఇక క్షేత్రస్థాయిలో బిఎల్‌ఓలు రాజకీయాలకు అతీతంగా పనిచేయలేకపోతున్నారు. ఓటర్ల జాబితాలపై సచివాలయ వ్యవస్థతో పాటు వాలంటీర్లు కూడా జోక్యం చేసుకుంటున్నారు. వైసిపి నుంచి చేర్చిన ఓట్లన్నీ ఈ సిబ్బంది సహకారంతోనే చేర్చారు. దీంతో ఓట్ల చేర్పులు, తొలగింపుల వ్యవస్థ అంతా రాజకీయ రంగు పులుముకుంది. దీంతో జాబితాలపై పారదర్శకత ▶ 2లో

వారితో మాట్లాడితే

రూ.10 వేల జరిమానా

- 17 కుటుంబాల కుల, గ్రామ బహిష్కరణ
- శానంపూడి, అరుంధతినగర్‌లో చాటింపు

5లో

స్మార్ట్ వర్క్‌తోనే

ఆశాజనక ఫలితాలు

ఎస్పీ వకుల్‌జిందాల్

8లో

వ్యవసాయం

డ్రోన్ సాయంతో చేస్తున్నాం..

- ఈ విధానం రైతులకు
  ఎంతో ఉపయోగపడుతోంది
- ప్రధాని నరేంద్ర మోడీతో
  మహిళా రైతు ముఖాముఖి



వర్చువల్‌గా ప్రధానితో మాట్లాడుతున్న వెంకట రమణమ్మ

ప్రజాశక్తి-శింగరాయకొండ

వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞాన్ని అందిపుచ్చుకునే విధంగా డ్రోన్ ఉపయోగించడంపై గుంటూరు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 12 రోజులు పాటు శిక్షణ పొందా.. మా గ్రామంలో వ్యవసాయ పనులకు డ్రోన్ వాడటం మొదలుపెట్టా.. ఇది అందరు రైతులకు ఉపయోగపడే విధంగా చూస్తున్నాం' అని కనిగిరి మండలం, చాకిరాల గ్రామ పంచాయతీలోని భూతంవారిపల్లి గ్రామానికి చెందిన కె.వెంకటరమణమ్మ తెలిపారు. శింగరాయకొండ మండలం, పాకల గ్రామంలో గురువారం నాడు జిల్లాపరిషత్ హైస్కూల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్ పద్ధతిలో రాష్ట్రంలోని శింగరాయకొండ మండలం, పాకల గ్రామానికి చెందిన వారితో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఐదు రాష్ట్రాలకు గానూ ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలం పాకలను ఎంపిక చేయటం జరిగింది. ప్రభుత్వ పథకాల ద్వారా తనకు కలిగే ప్రయోజనాన్ని వెంకట రమణమ్మ ప్రధానికి వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ వ్యవసాయరంగాన్ని అభివద్ధి చేసేందుకు కేంద్రప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించుకొని రైతులకు అండగా నిలుస్తోందన్నారు. వికసిత్ భారత సంకల్పయాత్ర పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు పెడుతున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు రాష్ట్రంలో అమలు చేస్తుందని, దానికి తోడుగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పేదల పక్షాన నిలబడి పనిచేస్తున్నారని సూచించారు. కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ మాట్లాడుతూ అన్ని సచివాలయాల పరిధిలో ఈ యాత్ర ద్వారా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేలా ▶ 2లో

వైసీపీతోనే అన్ని వర్గాలకూ న్యాయం

ప్రజాశక్తి-దర్శి

వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఎంపిపి గోళ్లపాటి సుధారాణి అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ఆ గ్రామ సర్పంచ్ బట్టు రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు అన్ని పథకాలు వైసిపిలోనే అందుతున్నాయని అన్నారు. సచివాలయ వ్యవస్థ, గ్రామ వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ షకీల, మిల్లర్ బుజ్జి, పీఏసీ చైర్‌పర్సన్ వేమిరెడ్డి చెన్నారెడ్డి, నాయకులు గోళ్లపాటి అచ్చయ్య, మల్లిఖార్జునరెడ్డి, యోహాను, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అందుకే ఆంధ్ర రాష్ట్రానికి జగనే కావాలని వైసిపి సీనియర్ నాయకులు అంబాల చిన వెంకటరెడ్డి, అంబాల శేఖర్ రెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని ఆర్వేపల్లి సచివాలయంలో గురువారం ఆంధ్ర రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం జరిగింది. పార్టీలకు, కులమతాలు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజాభివృద్ధి ధ్యేయంగా జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వారు కొనియాడారు. ముందుగా సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డులను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విద్యాసాగర్, ఎంపీడీవో రామచంద్రరావు, ఈఓపిఆర్ డి సుందర రామయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్తుల పాల్గొన్నారు.



కొత్తపల్లిలో మాట్లాడుతున్న ఎంపిపి

తాళ్లూరు: రాష్ట్రంలో మళ్లీ వైసిపి అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలన్నీ అందరికీ అందుతున్నాయని మండల పార్టీ అధ్యక్షులు తూము సుబ్బారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తురకపాలెం గ్రామంలో మన్నేపల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్ కుమ్మిత జయరామిరెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు అవసరం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాళ్లూరు జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అందరికీ సమన్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మళ్లీ ప్రజలందరూ వైసిపికే పట్టం కట్టాలని కోరారు. సంబంధిత బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యుగంధర్, కోఆప్షన్ మెంబరు వలి, సర్పంచ్‌లు వలి, శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు బ్రహ్మారెడ్డి, పులి ప్రసాద్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

అవినీతిని వెలికితీయాలని రైతుల వినతి

నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపణ

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని చెరుకూరు, పెరికపాలెం, నాగిరెడ్డిపాలెం, తిమ్మపాలెం, వెంకుపాలెం, ముళ్లమూరివారిపాలెం గ్రామాలలో నిధులు పక్కదారి పట్టించారని ఆయా గ్రామాల రైతులు గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రైతు భరోసా, పిఎం కిసాన్, కౌలు కార్డులు మరణించిన వారిపై, బినామీ పేర్లపై చెరుకూరు గ్రామ రెవెన్యూ అధికారి, కొంతమంది బినామీ రైతులు కలిసి అర్హులైన రైతులకు పథకాలు అందకుండా చేశారని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలుగా రెవెన్యూ అధికారి చేతివాటం ప్రదర్శించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. బినామీ పేర్లు పెట్టి నిధుల స్వాహా చేసిన రైతుల నుంచి నిధులను రికవరీ చేయాలని, గ్రామ రెవెన్యూ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిజమైన రైతులకు న్యాయం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న ప్రజలు

టిడిపి హయాంలోనే మైనార్టీల అభివృద్ధి

అవగాహన సదస్సులో శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ హయాంలోనే ముస్లిం, మైనార్టీల అభివృద్ధి జరిగిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ పేర్కొన్నారు. ఒంగోలు పాటిబండ్ల గోపాల స్వామి కన్వెన్షన్ హాలులో గురువారం ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి ముస్లిం నాయకుల అవగాహన సదస్సు జరిగింది. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సదస్సుకు టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మైనార్టీ సంక్షేమ అభివృద్ధి పథకాలను రద్దు చేసి వైసిపి ప్రభుత్వం ముస్లింలను దగా చేసిందని విమర్శించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 50 శాతం సబ్సిడీతో కూడుకున్న రెండు లక్షల వరకు రుణాలిచ్చారని, నూర్ బాషా ఫెడరేషన్ ఏర్పాటు చేశారన్నారు. పేద ముస్లింలలో విద్యావ్యాప్తి కోసం కృషి చేశారని, పేద ముస్లిం విద్యార్థులకు విదేశీ విద్యను అందించారన్నారు. ముస్లింలపై భౌతిక దాడులకు పాల్పడుతున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపి తెలుగుదేశం పార్టీ అధికారంలో తీసుకుని వచ్చే విధంగా ప్రతి ఒక్క ముస్లిం మైనార్టీల నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దనరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వెంటే ముస్లిం, మైనార్టీలు ఉన్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రసంగించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి షేక్ కరీముల్లా, ఒంగోలు పార్లమెంట్ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి అనీస్ అహ్మద్, రాష్ట్ర మైనార్టీ విభాగ ఉపాధ్యక్షులు షేక్ కపిల్ భాష, షేక్ సంధాని భాష రాష్ట్ర మైనార్టీ విభాగం అధికార ప్రతినిధులు షేక్ అజీమున్నీసా, షేక్ రోషన్ సంధాని, షేక్ రఫీ, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ కాలేషా వలి, బాపట్ల నియోజకవర్గ మైనార్టీ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖాసిం, ఒంగోలు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు అన్వర్ భాష, దర్శి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ మీరా మోహిద్దీన్, మార్కాపురం నియోజకవర్గ మైనార్టీ కమిటీ అధ్యక్షులు మహబూబ్ బాషా, కొండపి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ యసద్దాని భాష, యర్రగొండపాలెం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, గిద్దలూరు నియోజకవర్గ మైనార్టీ కమిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా, కందుకూరు నియోజవర్గ మైనార్టీ కమిటీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, ఒంగోలు నగరం మైనార్టీ కమిటీ అధ్యక్షులు షేక్ అజీజ్, , మహిళా నాయకులు ఆరిఫా, ముంతాజ్, నాయకులు షేక్ జాంషీర్ అహ్మద్, అంమ్రుల్లా, జాకీర్, బక్షి, సిలార్, నాయబ్, మున్నా, ఆర్ఎంపి బాషా పాల్గొన్నారు.



ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న ఎంఏ షరీఫ్ తదితరులు

ఓటర్ల జాబితాలపై సందిగ్ధం

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే ఓటర్ల జాబితాలపై అనేక ఫిర్యాదులూ అందాయి. అనేక తప్పిదాలు వెలుగుచూశాయి. సవరణలు పెడుతున్నారు. చేర్పుల కోసం దరఖాస్తులు పెడుతున్నారు. తొలగింపులపై ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. నేతల ఒత్తిళ్లకు లొంగితే చర్యలు తప్పవనే భయం కూడా వెంటాడుతోంది. ఏదేమైనా ఓటర్ల జాబితాలపైనే రాజకీయపార్టీలు సీరియస్‌గా దృష్టి సారించాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించాల్సిన బాధ్యత అధికారులపైనా ఉంది.

కరువు మండలాలుగా ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. స్మార్ట్ మీటర్ల ఆలోచన ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు, కరువు సమస్యపై రాష్ట్రంలోని రైతు , వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఈనెల 5న ఆందోళనకు పిలుపునిచ్చాయన్నారు. వారి ఆందోళనకు సిపిఎం మద్దతు తెలుపుతుందన్నారు. జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, డి సోమయ్య, ఎం రమేష్, ఊసా వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయం డ్రోన్ సాయంతో చేస్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

ముందుకు తీసుకుపోతున్నామన్నారు. రాష్ట్ర నోడల్ ఆఫీసర్ రామచంద్రుడు మాట్లాడుతూ 2040 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుందని వివరించారు. జనవరి 26వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఆధ్వర్యంలో స్టాల్స్‌ను పరిశీలించి.. వారిని అభినందించారు. అనంతరం బడుగు వికాసం ద్వారా మూడు కార్డను పంపిణీ చేశారు. స్వయం సహాయక సంఘాలకు నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలను చెక్కును అందజేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేసి ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఉజ్వల భారత పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ కనెక్షన్లు మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో సెర్ప్ సీఈవో మహమ్మద్ ఇంతియాజ్, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, డిపిఓ నారాయణరెడ్డి, జడ్పీ సీఈవో జాలిరెడ్డి, హనుమంతరావు, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, జడ్పీ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ, ఎంపిపి కట్ట శోభారాణి, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, సర్పంచ్ సైకం చంద్రశేఖర్, జీఎస్ఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ జమీఉల్లా, తహశీల్దార్ సిహెచ్.ఉష, పొన్నలూరు ఎంపీపీ మాధవరావు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలతో సబ్ కలెక్టర్ సమావేశం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, నమోదుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఈఆర్‌ఓ (ఎలక్ట్రోల్ రిజిస్టర్ అధికారి), ఉప కలెక్టర్ సేదుమాధవన్ అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక ఉపకలెక్టర్ వారి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాలకు చెందిన 257 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. బీఎల్వోలు అర్హులను గుర్తించి ఓటు నమోదు ప్రక్రియ చేపడుతున్నారని తెలిపారు. మరణాలు, వలసలపై గ్రామాల్లో బీఎల్వోల పరిశీలన అనంతరం తొలగిస్తామని చెప్పారు. సున్నా ఇంటి నెంబరుతో వచ్చిన ఓటరు నమోదుపై పూర్తి స్థాయిలో పరిశీలన చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉప తహసీల్దార్ భాగ్యలక్ష్మి, టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
3
శుక్రవారం 1 డిసెంబర్ 2023

32 నెలలు..10 మంది కార్యదర్శులు..

- ఇన్‌ఛార్జులే అధికం
- కుంటుపడుతున్న అభివృద్ధి పట్టించుకోని అధికారులు
- ఇది శింగరాయకొండ పంచాయతీ దుస్థితి



శింగరాయకొండ పంచాయతీ కార్యాలయం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామ పంచాయతీలో అధికారుల పాలన ఆందోళనకరంగా ఉంది. జిల్లా పంచాయతీ అధికారులు అలసత్వం కారణంగా పంచాయతీ కార్యదర్శి లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2021 ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. ఏప్రిల్ 3 నుంచి నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టారు. నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టి 32 నెలలు దాటింది. పంచాయతీ కార్యదర్శులు మారుతూనే ఉన్నారు. 2021 నుంచి డిసెంబర్ 2023 వరకూ 10 మంది పంచాయతీ కార్యదర్శులు మారారు. రెగ్యులర్ కార్యదర్శులుగా ఒకరిద్దరు బాధ్యతలు చేపట్టారు. మిగతా వారంతా ఇన్‌ఛార్జులే. ఇన్‌ఛార్జి కార్యదర్శులు ఈ పంచాయతీ మాకొద్దు బాబు అంటూ సెలవు పెట్టి వెళాల్సిన పరిస్థితి నెలకొంది. శింగరాయకొండ గ్రామపంచాయతీ మేజర్ పంచాయతీ. 2021లో ఇన్‌ఛార్జి కార్యదర్శిగా ఆర్.సైదులు బాధ్యతలు చేపట్టారు. తర్వాత జూనియర్ అసిస్టెంట్ శైలజాను ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆ తర్వాత శింగరాజు మారుతీరావు బాధ్యతలు చేపట్టారు. ఆయన సెస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత ఇఒఆర్‌డి అంజలీదేవి బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం రెగ్యులర్ కార్యదర్శిగా ఆర్.రామ్మోహన్ రావును నియమించారు. కొన్ని రోజుల తర్వాత ఆయన ఇతర ప్రాంతానికి బదిలీ అయ్యారు. శరత్ బాబును కార్యదర్శిగా నియమించారు. ఆయన సస్పెండ్ అయ్యారు. మరోసారి ఆర్. సైదులును ఇన్‌ఛార్జి కార్యదర్శిగా నియమించారు. అనంతరం రెగ్యులర్ కార్యదర్శిగా గ్రేడ్‌వన్‌గా ప్రమోషన్ పొందిన నెల్లూరుకు చెందిన సుబ్రహ్మణ్యంను నియమించారు ఆయన మూడు నెలలలోపు ఈ పంచాయతీ నాకు వద్దంటూ సెలవులపై వెళ్లిపోయారు. దీంతో కలికివాయి కార్యదర్శిగా ఆంజనేయులును ఇక్కడ ఇన్‌ఛార్జిగా నియమించారు. ప్రస్తుతం ఆయన్ని తొలగించి మూలగుంటపాడు పంచాయతీ కార్యదర్శి రామారావుకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ఇలా 32 నెలల కాలంలో 10మంది పంచాయతీ కార్యదర్శులు మారిపోయారు. దీంతో పంచాయతీ అభివృద్ధిలో ముందుకెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. సర్పంచి తాటిపర్తి వనజ సాక్షాత్తు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను కలిసి తమ గ్రామ పంచాయతీకి కార్యదర్శిని నియమించాలని అర్జీలు అందజేశారు. ఆ అర్జీలు బుట్ట దాఖలయ్యాయి. వార్డు సభ్యులు సైతం కార్యదర్శిని నియమించాలని పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.కార్యదర్శి లేకపోవడంతో గ్రామపంచాయతీలో పాలన అస్తవ్యస్తంగా మారింది. ఇక్కడ పంచాయతీ కార్యదర్శిని నియమించకపోవడం వెనక వైసిపి నాయకుల గ్రూపు కుమ్ములాటలే కారణమని తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్యదర్శిని నియమించి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

కుంటుపడిన అభివృద్ధి

రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడంతో పంచాయతీలో అభివృద్ధి కుంటుపడింది. ప్రభుత్వ కార్యక్రమాలు ముందుకు సాగడంలేదు. పంచాయతీ కార్యదర్శితో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్ట్ కూడా ఖాళీగా ఉంది. కార్యదర్శి లేకపోవడంతో పంచాయతీలో మార్కెట్ ఫీజు వసూలు టెండర్‌కు పిలిచే పరిస్థితి కూడా లేకుండా పోయింది.

బాలికపై అత్యాచారం కేసులో వ్యక్తికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి-దర్శి

బాలికపై అత్యాచారం కేసులో ఓ వ్యక్తికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి గురువారం తీర్పు చెప్పారు. అందిన వివరాల ప్రకారం.. 2020 ఏప్రిల్‌లో దర్శి మండలం కొర్లమడుగు గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన చాగంటి వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 సంవత్సరాలు జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పాడు. అప్పట్లో దర్శి ఎఎస్ఐ సాయిరెడ్డి కేసు నమోదు చేశారు. ప్రస్తుత ఎస్‌పి మలికాగర్గ్ ఆదేశాల మేరకు అప్పటి డిఎస్‌పి ప్రకాశరావు సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితుడిని రిమాండ్‌కు పంపారు. చార్జ్‌షీట్ దాఖలు చేశారు. అనంతరం ప్రస్తుత డిఎస్‌పి అశోక్‌వర్ధన్ ఆదేశాల మేరకు కేసున విచారించి నేరం రుజువు కావడంతో ముద్దాయికి జైలు శిక్ష, జరిమానా విధించారు. ఈ కేసుకు సహకరించిన ఎఎస్ఐ వెంకట స్వామి, కానిస్టేబుల్ కాశయ్య, హోంగార్డు కాశయ్యను ఎస్‌పి అభినందించారు.

అనారోగ్యంతో ఆర్మీ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్


అబ్దుల్ ఖాదర్(ఫైల్)

గిద్దలూరు మండలం కష్ణంశెట్టిపల్లె గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ ఖాదర్ (32) ఆర్మీలో హవల్దార్ పని చేస్తున్నారు. గౌహటీలో మంచు ప్రాంతంలో విధులు నిర్వహిస్తుండగా శ్వాస తీసు కోవడం ఇబ్బందిగా మారింది. దీంతో వైద్యశాలకు తీసుకు వెళ్తుండగా మార్గ మధ్యలో మతి చెందినట్లు ఆర్మీ అధికారులు అబ్దుల్ ఖాదర్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అబ్దుల్ ఖాదర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.


రహదారిపై బోల్తా కొట్టిన కారు

హైవేపై కారు బోల్తా
దంపతులకు తప్పిన ప్రమాదం

మార్టూరు రూరల్ : ఓ కారు అదుపు తప్పి బోల్తా కొట్టింది. సమయానికి ఎయిర్ బ్యాగులు ఓఫెన్ కావడంతో దంపతులు ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు. ఈ ఘటన మార్టూరు సమీపంలోని కోలలపూడి వద్ద గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. హైవే పోలీసుల కథనం ప్రకారం... జె. పంగులూరు మండలం బూదవాడ గ్రామానికి చెందిన ఈదా వెంకటరెడ్డి గతంలో మార్టూరు తహశీల్దారుగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం అమరావతిలోని సెక్రటేరియట్‌లో సిఎఫ్ఎస్ అండ్ టి డిపార్టుమెంట్‌లో సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తమ ఇంట్లో త్వరలో జరగనున్న శుభకార్యం పనుల నిమిత్తం వెంకటరెడ్డి, ఆయన భార్య భూలక్ష్మి కారులో విజయవాడ వెళ్లి తిరిగి బూధవాడ వస్తున్నారు. ఈ క్రమంలో వీరు ప్రయాణిస్తున్న కారు కోలలపూడి సమీపంలో జాతీయ రహదారిపై అదుప ్రతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా కొట్టింది. సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని కారు అద్దాలు పగలగొట్టి వెంకటరెడ్డి, భూలక్ష్మి దంపతులను బయటకు తీశారు. బోల్తాకొట్టిన వెంటనే కారు లోని రెండు ఎయిర్ బ్యాగులు ఓఫెన్ కావడంతో దంపతులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. హైవే అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అదించారు.

పథకాల అమలులో పురోగతి సాధించాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్


మాట్లాడుతూన్న ఎపిఎం రమేష్‌బాబు

ప్రభుత్వ పథకాల అమలులో పురోగతి సాధించాలని డిఆర్‌డిఎ వైఎస్ఆర్ క్రాంతి పథం ఎపిఎం రమేష్ బాబు విఒఎలకు సూచించారు. మార్కాపురంలోని ఎస్‌సి,బిసి కాలనీలోనున్న డ్వాక్రా బజారులో మండల సమాఖ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ జగనన్న తోడు పథకం ద్వారా చిరు వ్యాపారాలు చేసుకునే మహిళలకు రూ.10 వేల వంతున రుణాలు అందిచాలన్నారు. స్త్రీ నిధి రుణాలను నూరు శాతం రికవరీ చేయాలన్నారు. బ్యాంకుల ద్వారా మంజూరు చేస్తున్న రుణాలతో గేదెలు, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మొబైల్ బుక్ కీపింగ్‌లో అన్ని స్వయం సహాయక సంఘాలు ఏ గ్రేడ్ లో ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎల్‌సి నాగ భూషణం, స్త్రీనిధి మేనేజర్ సులోచన, సీసీలు మనోకుమారి, స్వామి, అకౌంటెంట్ నాగమణి, మండల సమాఖ్య కమిటీ సభ్యులు రఘూన్నీ, గోవిందమ్మ, విఒఎలు, గ్రామ సంఘాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమంలో రాష్ట్రం ఆదర్శం : వైసిపి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల


సంక్షేమం, అభివద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపినందుకే రాష్ట్రానికి సిఎం జగన్ అవసరమని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కటకానిపల్లి గ్రామంలో సర్పంచి పిక్కిలి కోటిలింగం అధ్యక్షతన రాష్ట్రానికి జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అబ్దుల్ మజీద్, వెన్నా కాశిరెడ్డి, గుండారెడ్డి రమణారెడ్డి, ఉప సర్పంచి రసూల్, లాలు నాయక్, కాశింపీరా పాల్గొన్నారు.

. **యర్రగొండపాలెం** : సంక్షేమ పథకాల పథకాల ప్రదాత జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ కోరారు. మండల పరిధిలోని కొలుకుల గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ ఏపీలో సంక్షేమాన్ని, అభివద్ధిని సమానంగా చూస్తూ పరిపాలన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని కొనియా డారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, వెంకటేశ్వరా ండ్డి, జబివుల్లా పాల్గొన్నారు.

కొండపి : మండల పరిధిలోని నెన్నూరుపాడు పంచాయతీలో సుమారు రూ.10 కోట్లలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎంపిడిఒ రమణమూర్తి తెలిపారు. నెన్నూరు పాడు సంచివాలయం వద్ద వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నోడల్ అధికారి, ఇఒపిఆర్‌డి వై.వేణు, పంచాయతీ సెక్రటరీ, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది,పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలతో ప్రజల బెంబేలు

ప్రజాశక్తి- మద్దిపాడు


ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు

విద్యుత్ చార్జీల పెంపులతో ప్రజలు రాత్రిపూట లైట్లు వేయాలంటే బెంబే లెత్తుతుఆన్నరని టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు తెలిపారు. మండల పరిధిలోని అన్నంగి గ్రామంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలు వివరించారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయంత బాబు మాట్లాడుతూ కరెంటు బిల్లులు గతంలో ఇంత పెద్దమొత్తంలో ఎప్పుడూ రాలేదన్నారు. రాత్రిపూట విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు నారిపెద్ది అనిల్, క్లస్టర్ ఇన్‌ఛార్జి దేవబత్తిన ప్రసాద రావు, యూనిట్ ఇన్‌ఛార్జి ముళ్ళూరి మురళి, మండవ గోపి చంద్, చింతల శ్రీను, మాజీ ఎంపీటీసీ పొద కొండయ్య, అన్నాబత్తిన శివ, అన్నాబత్తిన హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

ప్రజాశక్తి-పుల్లలచెరువు


ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని వైఎస్ఆర్‌కెపి ఎపిఎం వెంకటయ్య తెలిపారు. మండల పరిషత్ సమావేశపు భవనంలో స్వయం సహాయక సంఘాల పొదుపు గ్రూపుల మహిళలకు లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారా మహిళా సాధికారత సాధ్యమన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని తెలిపారు. లింగ వివక్షత అంతమయ్యేందుకు అందరకూ కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కందుల వెంకటయ్య, తహశీల్దారు దాసు, ఎంపిడిఒ మరియదాసు, ఎంఇఒ-2 ఇందిరా, వైస్ ఎంపిపి లింగంగుట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడదాం

◆ ప్రశాంతంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం ◆ అజెండాలోని అన్ని అంశాలు ఆమోదం ◆ మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చీరాల

ఎన్నికల సమయం దగ్గరకి వచ్చిన నేపథ్యంలో మునిసిపల్ కౌన్సిలర్లు అందరూ వార్డు అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి వహించి ప్రజల్లోకి వెళ్లాలని మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అజెండాలోని 59అంశాలను ఆమోదించారు. 13వ వార్డు శాంతి థియేటర్ రోడ్డులోని డివైడర్ వలన ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉంటున్నాయని, డివైడర్ తొలగించి బైకు పార్కింగ్‌కు ఆ స్థలాన్ని వాడుకునేలా చూడాలంటూ కౌన్సిలర్ బొనిగల జైసన్ బాబు చేసిన ప్రతిపాదనపై ప్రతిపక్ష కౌన్సిలర్ పాపిశెట్టి సురేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అయినప్పటికీ మెజారిటీ కౌన్సిలర్లు ఆమోదించారు. కౌన్సిలర్ బత్తుల అనిల్ మాట్లాడుతూ మునిసిపాలిటీలో అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు టెండర్లు మాత్రం వేస్తున్నారని అన్నారు. వాటిని కౌన్సిల్ ఆమోదం తెలుపుతున్నప్పటికీ పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇలాంటి కాంట్రాక్టర్లపై మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టి త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. పనులు త్వరగా పూర్తి చేస్తే



కౌన్సిల్ సమావేశంలో ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు

పాలకవర్గంకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని అన్నారు. కౌన్సిలర్ కీర్తి వెంకట్రావు మాట్లాడుతూ ఫైర్ స్టేషన్ గేటు అవతల వైపున 9వార్డులకు మురికి నీరు పారేందుకు ప్రధానమైన కాలువ దండుబాట వెంట ఉన్న కాలువని అన్నారు. ఆ కాలవను కూడిక తీయించి మురుగనీరు పారుదల సక్రమంగా జరిగేలా చేయాలని కోరారు. దోమల ప్రభావం అధికంగా ఉండటం వలన విష జ్వరాలు వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు మాట్లాడుతూ పట్టణంలో చెత్తను తొలగించే ఆటోలు ఇళ్ల వద్దకు రావడంలేదని అన్నారు. దానివల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ విషయంపై స్పందించిన ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ చెత్త ఆటోలను ఏజెన్సీ ద్వారా నియమించటం జరిగిందని, అయితే వారికి జీతాలు చెల్లించకపోవడంతో డ్రైవర్లు తాత్కాలికంగా ఆగిపోయారని అన్నారు. ఏజెన్సీ మేనేజర్‌తో మాట్లాడిన తర్వాత జీతాలు విడుదల చేశారని అన్నారు. త్వరలోనే యధావిధిగా చెత్త ఆటోలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్ కొండయ్య మాట్లాడుతూ కాళీ స్థలాల వద్ద పెరిగిన చెట్లను తొలగించి శుభ్రం చేసుకునేలా ప్రజలకు సూచించాలని అన్నారు. దోమలు అధికంగా ఉండటంతో ఈపాటికే రూ.5లక్షల వ్యయంతో ఫాగింగ్ మిషన్ కొనుగోలు చేసి వార్డులలో ఫాగింగ్ చేస్తున్నామని తెలిపారు. అవసరమైతే మరో మిషన్ కొనేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పట్టణంలోని మసీదు సెంటర్లో నిర్మిస్తున్న డ్రైనేజీ, రోడ్డు నిర్మాణ పనులు ఎంతో ప్రయాసతో చేయటం జరుగుతుందని అన్నారు. దీనివల్ల వాహన రాకపోకల అంతరాయం ఏర్పడిందని అన్నారు. ఆ ప్రాంతంలో డ్రైనేజీ పారుదల కాలువలు మూడు వైపుల నుండి వచ్చి ప్రధాన కాలువ ద్వారా కుందేరులో కలవటం జరుగుతోందని తెలిపారు. ఇంజనీర్ల సూచనలు, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణతో త్వరగా పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పట్టణ ప్రజలు విషయం గ్రహించి కొద్దిరోజులు సహకరించాలని ఛైర్మన్ కోరారు.



విఠలేశ్వర దేవాలయంలో మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున

మంత్రి నాగార్జున విస్తృత పర్యటన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని విఠలేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా జరుగుతున్న నక్షత్ర పూజలో పాల్గొని వన సమారాదనను వీక్షించారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను వైసీపీ నాయకులతో అడిగి తెలుసుకున్నారు. ఇటీవల తెనాలిలో ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భట్టిప్రోలు దళితవాడకు చెందిన మండే కిషోర్, గుండాల అభిలాష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు తన వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలితకుమారి, జడ్పిటిసి టి ఉదయభాస్కరి, సర్పంచి రవికరణ్మయి, ఉప సర్పంచి బుర్లే రాంప్రసాద్, మండల ఉపాధ్యక్షులు కె పిచ్చయ్యశాస్త్రి, షేక్ సలీం, వైసిపి మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, పట్టణ కన్వీనర్ కుందేటి రమేష్, బాలాజీ, వేల్పూరి నాగేశ్వరరావు, చిన్నారి, తూనుగుంట్ల శ్రీధర్, చెన్నయ్య పాల్గొన్నారు.



యుటిఎఫ్ సమావేశంలో కొమ్మోజి శ్రీనివాసరావు

యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - అద్దంకి

యుటిఎఫ్ సర్వసభ్య సమావేశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సమావేశంలో యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గ సభ్యు లను ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడుగా ఇట్టా రామారావు, ప్రధాన కార్యదర్శిగా బి పూర్ణచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు మాట్లాడారు. యాప్‌ల పేరుతో ఉపాధ్యాయులను వేధించటం, మెమోలు, షో కాజ్ నోటీసులు ఇవ్వడం హేయమైన చర్యని అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులపై చేస్తున్న ఒత్తిడిని ఆపకపోతే పోరాటం ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. పి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి హరిబాబు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జె బాబురావు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కెవి శ్రీనివాస రావు, ఎస్ హనుమంతరావు, కె గంగాధర్, డి రామాంజనే యులు, ఎస్‌కె మస్తాన్ వలి, బి చంద్రశేఖర్, పి బ్రహ్మం పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్



డిఇఒకో అర్జీ ఇస్తున్న ఎస్‌ఎఫ్ఐ ఆర్య

మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, భట్టిప్రోలులో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యా శాఖ జిల్లా అధికారి ఎర్రయ్యకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి మనోజ్, ఆర్య మాట్లాడుతూ భట్టిప్రోలులో మూడు ఇంటర్మీడియట్ కళాశాలలు ఉన్నప్పటికీ పరీక్ష కేంద్రం లేకపోవడంతో నగరం, చెరుకుపల్లి వెళ్లేందుకు విద్యార్థులు అవస్థలు పడుతున్నారని చెప్పారు. కొల్లూరు, వేమూరు మండలాల నుండి అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులు 35కిలోమీటర్ల దూరం నుండి చదువుకోవడానికి రావటమే కాక పరీక్షలకు కూడా మరింత దూరాలకు వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులను గుర్తించాలని కోరారు. తక్షణం పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.

8న అంగన్వాడీల సమ్మె

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్వాడీల సమస్యలపై ఈనెల 8నుండి జరిగే సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్ కోరారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ అధ్యక్షతన గురువారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రేఖ ఎలిజిబెత్ మాట్లాడారు. అంగన్వాడిలకు ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటిని అమలు చేయాలని, తెలంగాణ కంటే అదనంగా వేతనం ఇస్తామనే హామీని నిలబెట్టుకోవాలని కోరారు. మండల, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో అనేక ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిరవధిక సమ్మెకు పూనుకున్నామని అన్నారు. ప్రజలు తమ సమ్మెకు సంపూర్ణమైన సహకారాన్ని అందించాలని కోరారు.



అంగనవాడీల సమావేశంలో రేఖా ఎలిజిబెత్

సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు, బీఎస్పీ, జన విజ్ఞాన వేదిక, ఎస్ఎఫ్ఐ, రిటైర్డ్ ఉద్యోగులు, సంఘాల తమ మద్దతు ప్రకటించారని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు సేవలు అందిస్తున్న అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం వివిధ యాప్‌ల పేరుతో పని భారం పెంచారని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు జి శారద, అనిత, సీతామాలక్ష్మి, చిన్నమ్మాయి, కామేశ్వరి పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలూ అవసరమే

ఎస్పీ వకుల్ జిందాల్

ప్రజాశక్తి - బాపట్ల

ప్రతి విద్యార్థికి విద్య ఎంత ప్రధానమో క్రీడలు అంతే అవసరమని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో మూడు రోజులపాటు జరిగిన ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం అంతర్ అనుబంధ వ్యవసాయ కళాశాలల క్రీడల ప్రథమ దశ పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికాసాన్నిచ్చే క్రీడల్లో జట్టు స్ఫూర్తి ప్రధానమైందని అన్నారు. కలసికట్టుగా పోరాడితే విజయం తప్పక సిద్ధిస్తుందని అన్నారు. అందుకు కఠోర సాధనతోపాటు జట్టు సభ్యులతో పరస్పర సంబంధాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాలయాల్లో క్రీడలను ప్రోత్సహించడం వెనుక ఉన్న ఉద్దేశ్యాల్లో విద్యార్థుల్లో ఒకరిపట్ల మరొకరికి స్నేహపూర్వక వాతావరణం కల్పించే లక్ష్యమే ప్రధానమైందని అన్నారు.



క్రీడా విజేతలకు బహుమతులు, ట్రోఫీలు అందజేస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

విజేతలు వీళ్లే

స్థానిక వ్యవసాయ కళాశాలలో జరిగిన క్రీడా పోటీల విజేతల వివరాలను కళాశాల ఏడి వి శ్రీనివాసరావు ప్రకటించారు. టేబుల్ టెన్నిస్ పోటీలో బాపట్ల వ్యవసాయ కళాశాల ఫైనల్స్ లో విజేత కాగా తిరుపతి ఎస్‌వి వ్యవసాయ కళాశాల రన్నర్ గా నిలిచింది. బాపట్ల, నైరా వ్యవసాయ కళాశాలల మధ్య జరిగిన వాలీబాల్ ఫైనల్ పోటీలో నైరా కళాశాల విజేతగా నిలిచింది. బాపట్ల కళాశాల రన్నర్ స్థానాన్ని దక్కించుకుంది. కారమ్స్‌లో తిరుపతి ఎస్‌వి కళాశాల విజేత కాగా ఎచ్చర్ల కింజరపు ఎర్రన్నాయుడు కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ రన్నర్‌గా నిలిచింది. బాస్కెట్ బాల్ పోటీలో తిరుపతి ఎస్‌వి వ్యవసాయ కళాశాల విజేత కాగా నైరా రన్నర్ దక్కించుకుంది. షటిల్ బాడ్మింటన్‌లో నైరా కళాశాల విజేతగా నిలువగా బద్వేలు ఎస్‌బివిఆర్ కళాశాల ద్వితీయ స్థానానికి పరిమితమైందని వివరించారు. క్రీడల్లో విజేతలకు ఎస్‌పి వకుల్ జిందాల్ బహుమతులు అందజేశారు. సభకు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ పి సాంబశివరావు అధ్యక్షత వహించారు. సభలో జి కరుణసాగర్, పి సుధాకర్, ఆర్ రవికాంత్‌రెడ్డి, డిడి స్మిత్, వై రాధ, టివి శ్రీధర్ పాల్గొన్నారు.



2024 క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ స్వరూపరాణి

ఇంటర్నెట్ అంతరాయం

ప్రజాశక్తి - చిన్నగంజాం

సాక్షాత్తు దేశ ప్రధాని ప్రసంగానికి ఇంటర్నెట్ అంతరాయం ఏర్పడింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తుండగానే మూడుసార్లు అంతరాయం కలిగింది. మీ సెల్ లో నెట్ ఉందా మీ సెల్ లో నెట్ ఉందా అంటూ పంచాయతీ కార్యదర్శి అడగటం సభికులను నవ్వింపజేసింది. మండలంలోని కడవకుదురు గ్రామంలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. వీక్సిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం కదవకుదురు పంచాయతీలో నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ప్రధాని ప్రసంగం ప్రారంభమై 12గంటలకు ముగియాల్సి ఉంది. ఈ లోపు మూడు సార్లు ఇంటర్నెట్ అంతరాయం ఏర్పడింది. ప్రచార రథం వ్యానులో సమకూర్చిన ప్రదర్శన తెరకు ఇచ్చే పిన్నులు సరి చసుకోవడానికి సమయం పట్టింది. 12గంటల తర్వాత కూడా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తుండగానే నిర్వాహకుల మొబైల్ డేటా అయిపోయింది. తర్వాత ఎంత ప్రయత్నించినా కనెక్ట్ కాలేదు. చివరిగా నరేంద్ర మోడీ 2024 క్యాలెండర్ ఆవిష్కరించి ముగిసినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ గొల్లమూరి శివ కుమారి, ఎంపిడిఓ స్వరూపరాణీ, సంతరావూరు మెడికల్ ఆఫీసర్ కోట్ల కీర్తి సరోజ్, పంచాయతీ కార్యదర్శి వి సూర్యనారాయణ, విద్యా కమిటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేటి నుండి నరసరావుపేట బస్సు ప్రారంభం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

గ్రామీణ ప్రాంత కూడలిగా ఉన్న ఇంకొల్లు నుండి నరసరావుపేటకు ఏపిఎస్ ఆర్‌టిసి బస్సు సర్వీసు నేడు ప్రారంభించనుంది. పల్లె వెలుగు బస్సు ఉదయం 7.45గంటలకు, సాయంత్రం ఏడు గంటలకు బస్సు బయలుదేరుతుందని చిలకలూరిపేట డిపో మేనేజర్ రాంబాబు తెలిపినట్లు ప్రయాణికుల సంఘం అధ్యక్షులు అన్నంభోట్ల మోహన్ కృష్ణ శాస్త్రి తెలిపారు. పావులూరు, నాగండ్ల, ద్రోణాదుల, మార్టూరు, చిలకలూరిపేట మీదుగా నరసరావుపేటకు నడుస్తుందని తెలిపారు. ఇంకొల్లు నుండి బళ్లారి వెళ్లే వారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాశక్తి 5
శుక్రవారం 1 డిసెంబర్ 2023

వారితో మాట్లాడితే

రూ.10 వేల జరిమానా

- 17 కుటుంబాల కుల, గ్రామ బహిష్కరణ
- శానంపూడి, అరుంధతినగర్‌లో చాటింపు



చాటింపు వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

మాతమ్మ గుడి తిరునాళ్లకి డబ్బులు కట్టనందుకు గానూ 17 కుటుంబాలను కాలనీ పెద్దలు బహిష్కరించారు. వారితో ఎవరైనా మాట్లాడితే రూ.10 వేలు జరిమానా కట్టాలని దండోరా వేయించారు. శింగరాయకొండ మండలం, శానంపూడి గ్రామ పంచాయతీలోని అరుంధతి నగర్‌లో రెండు నెలల క్రితం మాతమ్మ గుడి తిరునాళ్ల జరిగింది. తిరునాళ్లకు అందరూ చందాలు ఇవ్వాలని కాలనీ పెద్దలు చెప్పారు. తాము చర్చికి పోతున్నామని, మేము డబ్బులు కట్టబోమని కొన్ని కుటుంబాలు తేల్చిచెప్పాయి. తిరునాళ్ల అయిపోయిన తర్వాత కాలనీ పెద్దలు చందాల లెక్క చూసుకొనే క్రమంలో కాలనీలో 40 కుటుంబాలు డబ్బులు ఇవ్వగా 17 కుటుంబాలు చందాలు ఇవ్వలేదని తేల్చారు. డబ్బులు కట్టాలంటూ ఆ కుటుంబాలను హెచ్చరించారు. అందుకు ఆ కుటుంబాలు ససేమిరా అన్నాయి. దీంతో పెద్దలు ఆగ్రహించి.. ఆ 17 కుటుంబాలను కుల బహిష్కరణతో పాటు గ్రామ బహిష్కరణ చేస్తున్నట్లు చాటింపు వేయించారు. ఎవరైనా ఆ కుటుంబాలతో మాట్లాడితే రూ.10 వేల జరిమానా కట్టాలని బుధవారం డప్పు కొట్టి చాటింపు వేయించారు. దీంతో 17 కుటుంబాల వాళ్లు గ్రామంలోని సచివాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. అక్కడ పట్టించుకోకపోవడంతో శింగరాయకొండ పోలీస్‌స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు ఇచ్చారు. తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించడంతో బాధితులు అక్కడికి కూడా వెళ్లి ఫిర్యాదు ఇచ్చారు. చర్చికి వెళ్లే తాము గుడికి డబ్బులు కట్టలేదని ఇబ్బంది పెట్టడం సరికాదని, దీనిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

మహిళా అభ్యున్నతికి పాటుపడ్డ 'గురజాడ'

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి



గురజాడ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమాజ పురోగమనానికి, మహిళాభ్యున్నతి తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు గురజాడ అప్పారావు అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలిపారు. స్థానిక సత్యనారాయణ పురం ఆంధ్రా హైస్కూల్ లో గురజాడ అప్పారావు 108వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత గురజాడ చిత్రపటానికి ఆంధ్రా హైస్కూల్ కరస్పాడెంట్ జి. విజయలక్ష్మి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం జరిగిన సభకు ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కంకణాల రమాదేవి మాట్లాడుతూ గురజాడ సనాతన సాంప్రదాయాలు, మూఢనమ్మకాలు అంతమవ్వాలని పోరాడారన్నారు. నాడు సాహిత్యం అంతా పండిత భాషలో సాగుతుంటే, ప్రజల భాషగా మార్చి సమాజ అభ్యున్నతికి గురజాడ పాటుపడ్డారన్నారు. మహిళా చైతన్యం, సమానత్వం, స్త్రీ వ్యక్తిత్వం కోసం తన రచనలను సాగించారన్నారు. కన్యాశుల్కం నాటకం, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ వంటి రచనల ద్వారా సమాజంలో ఉన్న బాల్యవివాహాలను నిర్మూలనకు ఆయన కషి సాగించారన్నారు. దేశమును ప్రేమించుమన్నా మంచియన్నది పెంచుమన్నా అనే గేయం ద్వారా గురజాడ దేశభక్తికి అసలైన భావాన్ని అందించారన్నారు. దేశమంటే సరిహద్దులు, కొండ, గుట్టలు కాదని, దేశమంటే మనుషులని, అన్నదమ్ముల్లా అన్ని మతాల ప్రజలు కలిసి ఉండాలని ఆయన కోరుకున్నారన్నారు. సుమారు 163 సంవత్సరాల క్రితం ఆనాటి సమాజంలో ఉన్న సనాతన సాంప్రదాయాలు, బాల్య వివాహాలు, సతీసహగమనం, వరకట్న దురాచారం, కన్యాశుల్కం వంటి దురాచారాల నిర్మూలనకు గురజాడ తన సాహిత్యం ద్వారా కషి చేశారన్నారు. ప్రభుత్వాలు నేడు గురజాడ రచనల ఆధారంగా అభ్యుదయ భావాలను, స్త్రీ సమానత్వానికి సంబంధించిన అంశాలను విద్యా విధానంలో పొందుపరచాలని ఆమె కోరారు. బాలబాలికలు ఆలపించిన దేశ భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు పి పద్మ, వి.సుమతి, పాల్గొన్నారు.



వైద్యసేవలందిస్తున్న డాక్టర్ సుందరరావు

'ఆలూరి' వైద్యశిబిరానికి విశేష స్పందన

430 మందికి ఉచితంగా వైద్యసేవలు

ప్రజాశక్తి-ఒంగోలు

శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి రిలీజియస్ ట్రస్టు మరియు ఆలూరి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం కొప్పోలు గ్రామ పంచాయతీ భవనంలో గురువారం నిర్వహించారు. ఈ క్యాంపునకు విశేష స్పందన లభించిందని సంస్థ డైరెక్టర్ డాక్టర్ సాయి గణేష్ తెలియజేశారు. ఈ క్యాంపులో 430 మందికి ఉచిత ఓపి, ఉచిత ఇసిజి, బి.పి, షుగరు పరీక్షతో పాటు సంవత్సరం వరకు డిసౌంట్లతో కూడిన కార్డును ఇచ్చినట్లు డాక్టర్ చల్లా వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రివిలేజ్ కార్డుతో సంవత్సరం పాటు కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా ఓపి చూస్తామని, లాబోరేటరీ పరీక్షలలో 20 శాతం డిస్కౌంట్‌ను, 15 శాతం డిస్కౌంట్ ఇన్ పేషెంట్లకు ఇస్తామని తెలియజేవారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మూర్తి సాతూలూరి కోరారు. జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీ కేవలం 95,000 రూపాయలకే చేస్తున్నామని చెప్పారు. క్యాంపులో న్యూరో సర్జరీ డాక్టర్ ఎ.వి.సుందరరావు, జనరల్ మెడిసిన్ డాక్టర్ చల్లా వెంకటేశ్వరరావు, గైనకాలజీ డాక్టర్ అనసూయ, డాక్టర్ సాయి గణేష్ పాల్గొని వైద్యసేవలందించారని సంస్థ ఎండీ డాక్టర్ రమ తెలిపారు. ఈ క్యాంపును ఆర్గనైజ్ చేసిన పాటిబండ్ల శ్రీనివాసరావు, వీరగంధం రవికుమార్, నలగర్ల వెంకటప్రసాద్‌కు, గ్రామ పెద్దలకు ఆలూరి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నరసింహామూర్తి సాతులూరి ధన్యవాదాలు తెలిపారు. క్యాంపులో మార్కెటింగ్ మేనేజర్ గోపికష్ణ, వెంకటరావు, శ్రీనివాసరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందిపై అభియోగాల విచారణకు

ఓరల్ ఎంక్వైరీ మేళా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీస్ సిబ్బంది, అధికారుల పై ఉన్న శాఖాపరమైన అభియోగాలను విచారించి నిజా నిజాలను నిగ్గు తేల్చేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం జిల్లా పోలీస్ గ్రౌండ్ వద్ద జిల్లా పోలీస్ అధికారులతో ఓరల్ ఎంక్వైరీ మేళాను నిర్వహించారు. మేళా జరుగుతున్న తీరును జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి, చట్టం ముందు అందరూ సమానమేనని ఓయీ విచారణ నిష్పక్షపాతంగా జరపాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, అధికారులపై ఉన్న శాఖాపరమైన అభియోగాల విచారణ నిమిత్తం ఓరల్ ఎంక్వైరీ మేళాను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. డి.ఎస్.పి ల వద్ద, సర్కిల్ ఇన్స్పెక్టర్ ల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది పై పెండింగ్ లో ఉన్న ఎంక్వయిరీలలో సాక్షులను విచారించడం జరిగిందన్నారు. విధినిర్వహణలో చేసిన పొరపాటులను విచారించి, డిపార్ట్మెంటల్ ప్రొసీడింగ్స్ ప్రకారం ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఓయీ త్వరగా పూర్తి చెయ్యడం వలన ప్రమోషన్స్ త్వరితగతిన పొందడానికి అవకాశం ఉంటుందని, వీటిని డిస్పోసల్ చేసే సమయం ఆలస్యమైతే ప్రమోషన్ కూడా ఆలస్యం అవుతుందన్నారు. సిబ్బంది యొక్క సంక్షేమాన్ని కాంక్షించి ఓయీ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్ , రేపల్లె డి.యస్.పి టి.మురళీకష్ణ, డి.యస్.పి.(ఎ.ఆర్.) ఎమ్.డి.హెచ్ ప్రేమ్‌కుమార్, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదాలు జరిగినప్పుడు

గోల్డెన్ అవర్ ఎంతో కీలకం

- ప్రథమ చికిత్సలో 3 అంశాలను గుర్తించాలి
- ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రముఖ వైద్యులు చాపల వంశీకృష్ణ సూచనలు





డాక్టర్ వంశీకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రమాదం జరిగిన తరువాత జరిగే మొట్టమొదటి గంట కాలాన్ని వైద్య పరి భాషలో గోల్డెన్ అవర్ (గోల్డెన్ అవర్ లేదా గోల్డెన్ టైమ్)గా పిలుస్తారు. రోడ్డు ప్రమాదాలలో ఏటా మూడు వేల మంది మృత్యువాత పడుతున్నారు. రహదారి నియమాలు పాటించక యువత ప్రమాదాలలో చిక్కుకొని మృత్యు ఒడికి చేరుతున్నారు. రహదారి ప్రమాదాలలో గాయపడిన వారిని గంట లోపు ఆసుపత్రికి చేర్చి చికిత్స అందించాలంటున్నారు ఒంగోలులోని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ నిర్వాహకులు, ఎముకలు, కీళ్లు, నరాల నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ. రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్సా విధానాల గురించి ఆయన ప్రజాశక్తికి వివరించారు. అవన్నీ ఆయన మాటల్లోనే...

రోడ్డు ప్రమాదాలతో ప్రతిరోజూ ప్రపంచ వ్యాప్తంగా సుమారు 3 వేల మంది చనిపోతున్నారు. భారతదేశంలో సంవత్సరానికి సుమారుగా 70 వేల మంది చనిపోతున్నారు. ప్రతి ఆరు నిమిషాలకి ఒకరు చొప్పున మృత్యువాతపడుతున్నారు. వీటికి అదనంగా ప్రమాదాల బారినపడి క్షతగాత్రులవుతున్న వారి సంఖ్యకు లెక్కే లేదు. రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్న వారిలో ఎక్కువ మంది 25 నుండి 40 సంవత్సరాల లోపు యుక్త వయస్కులు. కుటుంబానికి ఆర్థికంగా, సామాజికంగా ఆసరాగా ఉండాల్సిన వయస్సులోనే భార్యాబిడ్డలకు దూరమైపోతున్నారు. ఒక సర్వే ప్రకారం 60 శాతం రోడ్డు ప్రమాదాలు రాష్ డ్రైవింగ్, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన లేక జరుగుతున్నట్లు తేలింది.

గోల్డెన్ అవర్ అత్యంత విలువైంది

ప్రమాదం జరిగిన తరువాత జరిగే మొట్టమొదటి గంట కాలాన్ని వైద్య పరి భాషలో గోల్డెన్ అవర్ (గోల్డెన్ అవర్ లేదా గోల్డెన్ టైమ్)గా పిలుస్తారు. ఈ గంట కాలం అత్యంత విలువైంది. ఈ గంట కాలంలో చేసే ప్రథమ చికిత్స, హాస్పిటల్‌కి చేర్చి అందించే వైద్యం ఆ వ్యక్తిని మరణం నుండి కాపాడుతోంది. ఈ గంట కాలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వథా చేయరాదు.

ఫస్ట్ ఎయిడ్‌లో 3 అంశాలు గుర్తించాలి

ప్రథమ చికిత్సలో ప్రధానంగా 3 అంశాలు ఎయిర్ వే, బ్రీతింగ్, సర్క్యులేషన్ గమనించాలి

ఎయిర్ వే (గాలి పీల్చుకునే మార్గం- ముక్కు, గొంతు) :

ప్రమాదం జరిగిన తరువాత మొట్టమొదట ఎయిర్ వేకు అడ్డుపడే మట్టి, రక్తపు గడ్డలు, విరిగిన దంతాలు, ఇతరత్రా అన్నింటిని తొలగించి గాలి పీల్చుకోవడానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలి.

బ్రీతింగ్ (గాలి పీల్చుకోవడం) : ప్రమాదం జరిగిన తరువాత వ గాలి పీల్చుకునే విధానంలో ఏమైనా తేడా ఉందో, లేదో గమనించాలి. ఏదైనా తేడా ఉందని గమనిస్తే ముందు ఎయిర్ వే ఎలా ఉందో గమనించాలి. తరువాత మనం నోటి ద్వారా కత్రిమ శ్వాస (మౌత్ టు మౌత్ బ్రీతింగ్) ఇవ్వాలి.

సర్క్యులేషన్ (రక్త ప్రసరణ) :

ప్రమాదం జరిగిన తరువాత చేతి నాడి కొట్టుకోవడం బలహీనంగా ఉన్నా లేక శరీరం అంతా చెమటలు పడుతూ ఒళు చల్లబడుతున్నా బిపి పడిపోయి రక్తప్రసరణ తగ్గిపోతోందని గమనించాలి. వెంటనే కాళ్లు కొంచెం ఎత్తులో తల కొంచెం డౌన్‌లో ఉండేలా ఆ వ్యక్తిని పడుకోబెట్టాలి. తరువాత అరచేతి మడిమతో గుండెపై ఒక క్రమ పద్ధతిలో ఒత్తి ఒదులుతూ ఉండాలి. దీనిని వైద్య పరిభాషలో సిపిఆర్‌గా పిలుస్తారు. దీంతో రక్త ప్రసరణ కొంచెం పెరిగి ఆ వ్యక్తి కోలుకోవడానికి అవకాశం ఉంది. ప్రమాదానికి గురైన ఆ వ్యక్తిని వీలైనంత త్వరగా దగ్గరలో ఉన్న హాస్పిటల్‌కి చేర్చాలి. ఈ క్రమంలో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతని మర్చిపోకూడదు. ప్రమాదం జరిగిన తరువాత దెబ్బతగిలిన ప్రాంతం నుండి రక్తం ఆగకుండా కారుతుంటే వెంటనే కాసేపు ఆ ప్రాంతంపై గట్టిగా అదిమి పట్టడంతో రక్తస్రావం ఆగిపోయే అవకాశం ఉంది.

రోడ్డు ప్రమాదాలకు అతి వేగం, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడం. ముఖ్య కారణం. 40 కిలో మీటర్ల వేగంతో ప్రయాణించే ఒక వాహనానికి సడన్ బ్రేక్ వేస్తే ఆ వాహనం పూర్తిగా ఆగడానికి ప్రయణించే దూరం బ్రేక్ వేసిన దగ్గర నుండి 8 మీటర్లు. అదేవాహనం 80 లేక 100 కిలో మీటర్ల స్పీడ్ లో ఉన్నపుడు అది ఆగడానికి ప్రయాణించే దూరం ఇంకా ఎక్కువగా ఉంటుంది. ట్రాఫిక్ నిబంధనలను పాటిద్దాం క్షేమంగా ఇంటికి చేరుదాం.

ప్రమాదం జరిగినప్పుడు చేయకూడని పనులు :

- ధైర్యం కోల్పోవడం
- ప్రమాదానికి గురైన వ్యక్తిని కూర్చోబెట్టడం
- మంచినీళ్లు తాగించడం
- ఆ వ్యక్తి శరీరంలోకి దిగబడిన లేదా గుచ్చుకున్న గాజు పెంకులు, రాడ్డుని తీయడం. మరీ ముఖ్యంగా ఛాతిలోకి దిగబడిన వాటిని తీయడం.

తప్పుల తడకగా 'జగనన్న భూహక్కు'

• క్షేత్రస్థాయిలో పరిశీలన కరువు • నేటికీ పాతని హద్దురాళ్ళు • పొలిమేర డొంకలకే పరిమితమైన హద్దురాళ్ళు • పట్టాదారు హక్కు పత్రాల స్వీకరణకు రైతుల అనాసక్తి

ప్రజాశక్తి - ఇంకొల్లు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్షణ కార్యక్రమం నేటికీ అన్ని గ్రామాలలో పూర్తికాలేదు. పూర్తి అయి భూ హక్కు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీకి ప్రారంభించిన గ్రామాలలో ఆ పుస్తకాల్లో అన్నీ తప్పుల తడకగానే ఉన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. వాటిలో కొన్ని భూ విస్తీర్ణాలలో తేడా ఉంటే మరికొన్ని హక్కుదారు పేరుకు బదులు మరో పేరు, ఫోటోకు బదులు వేరొకరి ఫోటో, మగవారికి బదులు మహిళాల ఫోటోలు, విస్తీర్ణాలు తేడా అసమగ్రాంగా ముద్రణ అయి ఉన్నట్లు రైతులు చెబుతున్నారు.


పడిపోయిన జగనన్న భూ హక్కు హద్దు రాళ్లు

హక్కు పత్రాల కోసం ముందుకు రాని రైతులు

మండలంలోని నాగండ్ల గ్రామంలో సర్వే పూర్తి అయింది. అయినా రైతుల పుస్తకాలు కొన్ని సచివాలయం నుండి పంపిణీ కోసం రెవెన్యూ శాఖ ఆధీనంలోకి వచ్చాయి. అయితే వాటిని చూసిన రైతులు తప్పులు తడకగా ఉన్నాయని తీసుకోవటానికి ముందుకు రావడం లేదు. దాదాపు నెల రోజుల క్రితమే పుస్తకాలు వచ్చినప్పటికీ వాటిలో కొద్దిమంది రైతులు మాత్రమే తీసుకొని వెళ్లారు. మిగిలిన పుస్తకాలన్నీ అక్కడ ఒక బల్లపై అట్టపెట్టలో పడవేసి ఉన్నాయి. ఎవరైనా రైతు వెళ్లి పుస్తకం కోసం అడిగితే సచివాలయ సిబ్బంది వాటిలో నీ పుస్తకం ఏదో ఎత్తుకోమని సమాధానం చెబుతారు. పుస్తకాలు కొన్ని మాత్రమే వచ్చాయని, పూర్తిగా ఇంకా రాలేదని చెబుతున్నారు. వెతుక్కున్న రైతు ఆ పుస్తకాన్ని చూసి, అందులో తప్పులు చూచి పుస్తకాలు తీసుకోకుండానే వెళ్లిపోతున్నారు. హాక్కుదారు పుస్తకాలు వచ్చిన మొదట్లో సంబంధించిన రైతులను వేలిముద్రలు వేసి పుస్తకాలు తీసుకోవాలని అధికారులు చెప్పారు. తప్పుల తడకగా ఉన్న పుస్తకాలు అధికారకంగా వేలిముద్ర వేసి తీసుకుంటే తరువాత ఎలాంటి సమస్య వస్తుందోనని రైతాంగం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆ తర్వాత ఈ ముద్ర వేయకుండానే సంతకాలు చేసి పుస్తకాలు తీసుకోవచ్చని అధికారులు చెప్పారు. అయినా పుస్తకాలు తీసుకోవటానికి రైతులు ముందుకు రావడం లేదు. పుస్తకాలు కూడా రైతులు అందరికీ పూర్తిస్థాయిలో ముద్రించి రాలేదు. ఇంకా కొన్ని రావలసి ఉన్నది. ఇప్పటికి వచ్చిన పుస్తకాలే రైతులు తీసుకోకుండా ఉండటంతో సబందిత అధికారులు ఏమి చేయాలో పాలు పోక మిన్నకుండా ఉన్నారు.

క్షేత్రస్థాయిలో కరువైన పరిశీలన

సర్వే చేపట్టిన మొదట్లో అదికారులు సంబంధిత పొలం ప్రాంతాలకు వెళ్లి డ్రోన్ మ్యాపింగ్ పాయింట్లు ఫోటోలు చూపించి రైతులను తమ పొలం ఏదో గుర్తుపట్టమని, సర్వే నెంబర్ల ప్రకారం చూపించి చెప్పారు. రైతులు అందరూ రాకపోయినప్పటికీ ఆ ప్రాంతంలో ఉన్న ఏదో ఒక రైతు మ్యాపింగ్ చూయించి పొలాల హద్దులు పత్రాల్లో నిర్ణయించుకున్నారు.

నేటికీ పాతని హద్దురాళ్ళు

సర్వే పూర్తయి మూడు నెలలు గడిచింది. అయినప్పటికీ ఇప్పటివరకు పట్టాదారు పాసుపుస్తకం ప్రకారం డివిజన్లో గాని, సర్వేలలో గాని రైతుకి మధ్య గుర్తింపు హద్దురాళ్ళు పాత లేదు. పత్రాలలో ఆన్లైన్లో మాత్రమే గుర్తించారు. పట్టా రైతులు నమోదు కోసం భూహక్కు పత్రాలు తీసుకొని కార్యాలయాల చుట్టూ తిరిగారు. అధికారుల నిర్లక్ష్యం, వలస వ్యవసాయం, ఏజీవనోపాధి కోసం పొరుగు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న భూ హక్కుదారులు నమోదు కోసం రోజుల తరబడి తిరగలేక విసిగిపోయారు. కొంతమంది సచివాలయ అధికారులు వారి వద్ద నుండి కొంత సొమ్ము తీసుకొని ఆదివారం ముగిసిన సమయాలలో నమోదు చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. అయినా ఇప్పుడు వారివీ కూ డ సక్రమంగా నమోదు కాలేదని వాపోతున్నారు.

పొలిమేరలు, డొంకలకే పరిమితమైన హద్దురాళ్ళు

పొలాల మధ్య రాకపోకల డొంకలు, పొలిమేర దొంకలు కొలచి వాటి హద్దు గుర్తింపు రాళ్లు నెల రోజుల క్రితం పాతించారు. అయితే అవి ఇప్పటికే కొన్ని చోట్ల పడిపోయి ఉన్నవి. అవి శాశ్వితంగా కాకుండా తాత్కాలికంగా పాతడం వల్ల అలా పడిపోయినవని రైతులు అంటున్నారు

నెల రోజులుగా అందని ఇసుక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలో జగనన్న కాలనీలో గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులకు నెల రోజులుగా ఇసుక అందకపోవడంతో గృహ నిర్మాణాలు చేపట్టలేకపోతున్నామని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వర్షాలు పడే సమయంలో రహదారులు సరిగా లేక వర్షపు నీరు నిలబడి ఉన్న సమయాల్లో అధికారులు తమ చుట్టూ తిరిగి గృహాలు నిర్మించాలని తమపై ఒత్తిడి చేశారని, ప్రస్తుతం వర్షాలు లేక వాతావరణం అనుకూలంగా ఉండి గృహాలు నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తుండగా ఇసుక దొరకక నిర్మాణాలు చేపట్ట లేకపోతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. భట్టిప్రోలు, కొల్లూరు మండలాలకు జువ్వలపాలెం రిచ్ నుండి అధికారులు ఇసుక తెచ్చుకునేవారు. కానీ నెల రోజుల నుండి ఈ రీచ్లో ఇసుక తరలించడానికి నిరాకరించడంతో ఇసుక సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు.


ఇసుక లేక నిలిచిన జగనన్న కాలనీ నిర్మాణాలు

మండలంలో సుమారు 2700లకు పైగా పట్టాల మంజూరై వాటిలో గృహ నిర్మాణాలు చేపట్టారు. గత అక్టోబర్ నెల వరకు అధికారులు ప్రతివారం గృహ నిర్మాణాలపై సమీక్షలు చేపట్టారు. గృహాలు నిర్మించాలని చేసిన ఒత్తిడితో అనేక మంది లబ్ధిదారులు స్థలాలను కూడా వదులుకునేందుకు సిద్ధపడ్డారు. కానీ ప్రస్తుతం ఎక్కడా లేని విధంగా జువ్వలపాలెం రిచ్లో మాత్రమే ఇసుక నిలిపివేయటం పట్ల లబ్ధిదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ నుండి చిలుమూరు వరకు ఎక్కడ ఇసుక రీచ్ నిలుపుదల చేయకపోయినప్పటికీ మంత్రి నాగార్జున ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గంలోనే ఇసుక రీచ్ నిలిపివేయటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి గృహ నిర్మాణాలు చేసుకునేందుకు అవసరమైనా ఇసుక సరఫరా చేయాలని కోరుతున్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం జగన్ కృషి

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్ర అభివృద్ధికి సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. రాణి సత్రం, రోడ్లు, నాడు నేడు కింద రెండు స్కూల్లో భవనాలను, పట్టణంలో ప్రజల సౌకర్యార్థం రూ.4కోట్లతో పూర్తి అయిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన గురువారం ప్రారంబిచారు. తీర ప్రాంత ప్రజల కోరిక నిమిత్తం వంగవీటి మోహన రంగా విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. రోడ్డు వైండింగ్లో తొలగించబడ్డ బాపూజీ విగ్రహం, పొట్టి శ్రీరాముల విగ్రహాలను అదే ప్రాంతాల్లోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆశయాల మేరకు రాష్ట్రాభివృద్ధి కోసం జగన్ కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాథ గుప్త, రూరల్ కన్వీనర్ గాదే వెంకయ్య బాబు, తులసి దుర్గాప్రసాద్, చదలవాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


నాడు నేడు బడిని ప్రారంభిస్తున్న మోపిదేవి వెంకటరమణ

రేపల్లె : ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని పేటెరు గ్రామంలో సర్పంచి కనపర్తి వసుమతి, వైసిపీ గ్రామ ఇంఛార్జి కనపర్తి రవికిరణ్ గురువారం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కనపర్తి రవికిరణ్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పన దిశగా పేటెరు గ్రామాభివృద్ధి జరిగిందని అన్నారు. రూ.45కోట్లను గ్రామ ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాల ద్వారా గాని, వివిధ మౌలిక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య, కో ఆప్షన్ నెంబర్ ఫరీద్, విశ్వేశ్వరం సర్పంచ్ కరి నాగమలేశ్వరరావు, పంచాయితీ సెక్రెటరీ యార్లగడ్డ దశరథ రామయ్య పాల్గొన్నారు.

నేడు రోటరీ గవర్నర్ రాక

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ గవర్నర్ బూసిరెడ్డి శంకరరెడ్డి నేడు పంగులూరులో పర్యటించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు కరణం హనుమంతరావు, డిస్ట్రిక్ట్ చైర్మన్ చిలుకూరు వీర రాఘవయ్య తెలిపారు. స్థానిక భీమలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకుంటారని తెలిపారు. భూసార, నీటి పరీక్షలు కేంద్రాన్ని సందర్శిస్తారని అన్నారు. పాలకేంద్రం దగ్గర ఉన్న వాటర్ ప్లాంట్ ను పరిశీలిస్తారని తెలిపారు. రోటరీ గంగను పరిశీలించి, రోటరీ భవన్ వద్ద నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభిస్తారని తెలిపారు. అక్కడ మొక్కలు నాటుతారని అన్నారు.

వెంకటేష్ను గెలిపించుకుందాం

ప్రజాశక్తి - చీరాల

అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్న వైసిపిని రాబోయే ఎన్నికల్లో గెలిపించుకోవాలని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ మించాల సాంబశివరావు, 15వ వార్డు కౌన్సిలర్ దాసరి శారదరామకృష్ణ ఆధ్వర్యంలో జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమం గురువారం నిర్వహించారు. 19వ వార్డులో రు.14.56కోట్లు, 15వ వార్డు పరిధిలో రు.9.84కోట్లు లబ్ధిదారులకు నేరుగా అందించారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సిఎంగా జగనన్నను, చీరాల ఎంఎల్ఏగా కరణం వెంకటేష్ను గెలిపించుకోవాలని అన్నారు. అనంతరం వైసిపి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వైసిపి పట్టణ అధ్యక్షులు కోంద్రు బాబ్జి, గుంటూరు మాధవరావు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ డిఈ ఐశయ్య పాల్గొన్నారు.

వేటపాలెం : జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన వాలంటరీలు జగనన్న కార్యక్రమానికి గైరహాజరైతే ఎలా అంటూ మాజీ సర్పంచి కట్ట గంగయ్య అన్నారు. దేశాయిపేట-2 సచివాలయం పరిధిలో జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నేతాజీ, ఏపిఎం శ్రీనివాసులు, రావన్నపేట సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, వైసిపి అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, పులి వెంకటేశ్వర్లు, లేళ్ల శ్రీధర్, ఆర్బికె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, పిట్టు హనుమంతరెడ్డి, జమ్మి ప్రసాదరెడ్డి, షేక్ హాలీ, సాలేహ, బడుగు రత్నకిషోర్, మధుర రవి పాల్గొన్నారు.


వికాస్ పత్రాలు చూపుతున్న సర్పంచుల సంఘం ప్రతినిధులు

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సర్పంచుల సంఘ సమావేశం గురువారం నిర్వహించారు. సంఘ నియోజకవర్గ అధ్యక్షులు పావులూరి హేమ చంద్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా అధ్యక్షులు గోగినేని వసుధ హాజరయ్యారు. పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవి రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు జరిగిన సమావేశంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని అన్నారు. పంచాయతీల నిధులు మొత్తం ప్రభుత్వమే లాగేసుకుని పథకాలకు వాడుకున్నారని అన్నారు. పంచాయతీలకు సమాంతరంగా సచివాలయాలు ఏర్పాటు చేసి పంచాయతీలను అధోగతి పాలు చేశారని ఆగ్రహ వ్యక్తం చేశారు. డిసెంబర్ 14న జరిగబోవు పంచాయతీరాజ్ ఛాంబర్ జోనల్ మీటింగ్ కు సర్పంచులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల సంక్షేమ సంఘం కార్యదర్శి, తోకలవానిపాలెం సర్పంచ్ టి కృష్ణమోహన్, గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కల్లూరు శ్రీనివాసరావు, శివశంకర్ పాల్గొన్నారు. అనంతరం వికాస్ పత్రాలను అందజేశారు.


మాట్లాడుతున్న ఘంటసాల వేదిక కోట వెంకటేశ్వరరెడ్డి

ఘంటసాల జయంతి మాసోత్సవాలు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

నేటి నుంచి చీరాల, బాపట్ల పట్టణాల్లో ఘంటసాల 101జయంతి మాసోత్సవాలు ప్రారంభం అవుతాయని ఘంటసాల చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కోటా వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఘంటసాల 101జయంతి సందర్భంగా కళాభిమానులు, సంగీత అభిమానులు, సోదర సంఘాల ఆధ్వర్యంలో డిసెంబరు 1నుండి మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వెదుళ్ళ పల్లి చైతన్య భవనంలో సన్నాహ సమావేశం గురువారం నిర్వహించారు. నేడు ఉదయం చీరాలలోని ఘంటసాల విగ్రహం వద్ద, మద్యాహ్నం బాపట్లలోని ఘంటసాల గ్రహం వద్ద ప్రారంభోత్సవం జరుగుతుందని అన్నారు. కార్యక్రమాలలో జూపూడి కోటేశ్వరావు, నిర్మలమ్మ, చైతన్య కుమార్, సుభాని పాల్గొన్నారు.


డీలర్ల సమావేశంలో తహాశీల్దారు వెంకటేశ్వరరావు

క్రమం తప్పకుండా సరుకులు ఇవ్వాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలో వివిధ గ్రామాల్లో చౌక ధరల దుకాణదారులుగా పనిచేస్తున్న డీలర్లు క్రమం తప్పకుండా ప్రజా పంపిణీ సరుకులు ఇవ్వాలని తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో గురువారం డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చౌక ధరల దుకాణం ద్వారా లబ్ధిదారులకు అందజేసే సరుకుల్లో కొన్ని పూర్తిస్థాయిలో అందటం లేదనే విషయాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. కాగా కందిపప్పు 20శాతం, పంచదార 50శాతం విడుదల అవుతుండడంతో లబ్ధిదారు లకు పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోతున్నామని డీలర్లు తెలిపారు. దీనివలన గ్రామాల్లో లబ్ధిదారుల నుండి ఆరోపణలు ఎదురౌతున్నట్లు తహశీల్దారు దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం నుండే సరఫరా పూర్తిస్థాయిలో ఉండటం లేదనే విషయాన్ని సున్నితంగా లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు.



సజ్జ శ్రీలక్ష్మిని ఘనంగా సన్మానిస్తున్న ఉద్యోగులు, ఎంపిడిఓ

సజ్జ శ్రీలక్ష్మి సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - వేటపాలెం

ఈఓఆర్డి సజ్జ శ్రీలక్ష్మి సేవలు స్ఫూర్తిదాయకమైనవని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన ఆమెను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సజ్జ శ్రీలక్ష్మి సహచర ఉద్యోగుల మన్ననలు పొందారని అన్నారు. శ్రీలక్ష్మి వీడిఓగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ఈఓఆర్డిగా ఉద్యోగ విరమణ వరకు అనేక అంశాలను గుర్తు చేసుకున్నారు. ఆమె శేష జీవితం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ముందుగా శ్రీలక్ష్మిని ఎంపీడీఓ కె నేతాజీ, సూపర్నెంట్ ఎంవిఎస్ శర్మ, పంచాయతీ కార్యదర్శులు రాజశేఖరరెడ్డి, శివ లీల, పూర్ణ కుమారి, శారదా, మండల శ్రీనివాసరావు, బాలిగ సురేంద్ర, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పవల్లి శాలువాలతో సత్కరించారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బికె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, వైసిపి అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, కొత్తపేట పంచాయితీ వెంకటేశ్వర్లు, ఏపీఎం శ్రీనివాసరావు, యుడిసి జయరాజ్, నాన్సీ సౌజన్య, దేశాయిపేట కోటేశ్వరరావు, జిడుగు మస్తాన్‌రావు, రామన్నపేట సర్పంచి కందేటి రమణ, ఉపసర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, మాజీ సర్పంచ్ లీల, శ్రీధర్, రిటైర్డ్ ప్రిన్సిపల్ సత్రం మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

నూతన సిఐగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్



సిఐ బి శ్రీనివాసరావు

ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బత్తుల శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సిఐగా పని చేసిన సూర్యనారాయణ ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఇంకొల్లు సర్కిల్ పరిధిలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

కొత్తపాలెంలో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని పావులూరు శివారు కొత్తపాలెం గ్రామానికి చెందిన బాచిన అక్కారావు (70) మృతి చెందగా కుటుంబ సభ్యులు నేత్రాలు దానం చేసేందుకు ముందు వచ్చారు. సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి వెంకటేశ్వర్లు గుంటూరు శంకర కంటి వైద్యశాలకు సమాచారం ఇచ్చారు. వైద్యులు కొత్తపాలెం వచ్చి కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసినందుకు అక్కారావు భార్య చిన్నమ్మాయి, కుమారులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావును రోటరీ అధ్యక్షులు కరి కమల్లేశ్వరరావు, కోశాధికారి చుండి సాంబశివరావు అభినందించారు.



బహుమతులు అందజేస్తున్న ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్

ప్రోత్సాహకాలు పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి టిడిపి ఎంతగానో కృషి చేసిందని ఎంఎల్ఎ అనగాని సత్య ప్రసాద్ అన్నారు. ఇసుకపల్లి పాల ఉత్పత్తిదారులకు ఆయన ప్రోత్సాహక బహుమతులు గురువారం పంపిణీ చేశారు. సంఘం డైరీ పాల ఉత్పత్తిదారులకు అధిక బోనస్ ఇస్తుందని తెలిపారు. సంఘం డైరిని దెబ్బతీసేందుకు సిఎం జగన్ అమూల్ డైరిని రాష్ట్రానికి తీసుకువచ్చారని విమర్శించారు. 160మంది పాల ఉత్పత్తి దారులకు గ్రైండర్లు, మిక్సీలు, పాల క్యాన్లు తదితర బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాలకేంద్రం ప్రెసిడెంట్ ముత్తవరపు తేజ్ కుమార్, సెక్రెటరీ శంకర్ దండమూడి, ధరణి కుమార్ పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : గొట్టిపాటి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవి

ప్రజాశక్తి- సంతమాగులూరు

టిడిపి అధికారానికి వస్తేనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని పాత మాగులూరు ఎస్సీ కాలనీలో బాబు షురిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో టిడిపి జండా ఆవిష్కరించారు. కాలనీలో ఇంటింటికి వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరించారు. మహాశక్తి, అన్నదాత, యువగళం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి రక్షిత మంచినీటి పథకంతో పాటు పూర్ టు రిచ్ కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో 3,13,832లక్షల గృహ సముదాయాలను 90శాతం నిర్మాణాలు చేశామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తేల్రపోలు రమేష్, చేవూరి వాసురెడ్డి, కొనికి శ్రీనివాసరావు, నన్నెబోయిన ఏడుకొండలు, అనంతవరపు దేవా, శ్యాంబాబు, పసుపులేటి కోటేశ్వరరావు, జిర్రా బాబూరావు, చల్లా బ్రహ్మారావు, చల్లా కోటేశ్వరరావు, పెరుమాళ్ళ వీరయ్య, గుండపునేని సత్యం, జనసేన నాయకులు చల్లా వెంకట కృష్ణారావు పాల్గొన్నారు.

బాపట్ల : ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చానని టిడిపి ఇన్‌ఛార్జి వేగేసన నరేంద్ర వర్మ అన్నారు. ప్రతి ఇంటికి టిడిపిని చేరువ చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఇంటింటికీ టిడిపి కార్యక్రమాన్ని పట్టణంలోని 8వ వార్డులో గురువారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి శాసనసభ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను ఆశీర్వదించాలని కోరారు. దశాబ్ద కాలంగా చేస్తున్న ప్రజాసేవకు రెట్టింపుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో గోలపల శ్రీను, ఫరీద్ మస్తాన్, నక్కు నాగేశ్వరావు, కేసన రాజు, అనోజు రామ కృష్ణ రెడ్డి, దమ్మాలపాటి రాఘవేంద్ర, కేసన ధర్మ, అనోజు యలమందమ్మా, చింత ఏసోబు, పల్లం సరోజిని, జీవన్ పాల్గొన్నారు.

చీరాల : టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య అన్నారు. బాబు షురిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పిట్టువారిపాలెం గ్రామంలో గురువారం నిర్వహించారు. ఇంటికి వెళ్లి టిడిపి పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గౌరీ అమర్నాథ్, టిడిపి గ్రామ అధ్యక్షులు శీను నక్కల, జనార్ధన్, రవికుమార్, శ్రీనివాసరావు, తేజ, రజిని, సుబ్బలక్ష్మి, లలిత, లావణ్య, తిరుపతి రాయుడు, వెంకటేశ్వర్లు, జగదీష్ పాల్గొన్నారు.


కొల్లూరు : భవిష్యత్తుకు టిడిపి గ్యారెంటీ కార్యక్రమం టిడిపి, జనసేన సంయుక్తంగా గురువారం నిర్వహించారు. టిడిపి అధికారానికి వస్తే అమలు చేయబోయే పథకాలను వివరించారు. బాబు షురిటీ సర్టిఫికెట్లపై వివరాలు నమోదు చేశారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు బొందలపాటి చలమయ్య, ఎర్ర హరిబాబు, తోటకూర శేషగిరి, కోన నరేష్, గరికపాటి గోపి, మేకల బాలాజీ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



కరపత్రాలు, చీర పంపిణీ చేస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ

మండలానికి చేరిన ఫారం- ఏ నోటీసులు

ప్రజాశక్తి - పంగులూరు



ఫారం ఎ నోటీసులు

కేంద్ర ఎన్నికల సంఘం నుండి మండలానికి సుమారు 600 ఫారం- ఏ నోటీసులు వచ్చినట్లు తెలిసింది. గత వారం రోజుల నుండి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఓటర్లకు అందినట్లు సమాచారం. దీంతో ఫారం - ఏ నోటీసులు అందిన ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఒక ఓటర్ను పోలిన మరో ఓటరు ఉంటే వాటిలో ఇద్దరు ఓటర్లకు నోటీసులు పంపుతున్నారు. ఓటర్ల నమోదులో పొరపాటున ఇద్దరు ఓటర్లకు ఒకే అడ్రస్ ఉన్న, ఒకే డోర్ నెంబర్ ఉన్న వారికి కూడా నోటీసులు పంపుతున్నారు. ఒకే ఓటరుకు రెండుచోట్ల ఓటు ఉన్న వారికి కూడా ఫారం - ఏ నోటీసులు పంపుతున్నారు. ఈ విధంగా రకరకాల కారణాలతో ఓటర్లకు ఫారం- ఏ నోటీసులు ఇస్తున్నారు. ఈ నోటీసులు వచ్చిన వాళ్ళు స్థానిక రెవిన్యూ అధికారులను కలిసి ఆ ఓటు తమదేనని, వేరే వారిని రద్దు చేయాలని దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. అయితే ఓటర్లు సకాలంలో స్పందించకపోతే ఓట్లు రద్దు అయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు. రెవెన్యూ అధికారులు ఓటర్లను కలిసి, ఫారం - ఏపై పరిశీలన జరిపి నిజమైన ఓటర్లు, అర్హులైన ఓటర్లను గుర్తించి ఎన్నికల కమిషన్‌కు అధికారులే ఓటర్ల నుంచి దరఖాస్తు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

రూ.60 లక్షల నిధులు దుర్వినియోగం

ప్రజాశక్తి - భట్టిప్రోలు



సమావేశంలో తూనుగుంట్ల సాయిబాబు

గత మూడేళ్ల కాలంలో ఎన్ఆర్ఇజిఎస్ కింద గుర్తించిన పనులు చేయకుండానే రూ.60 లక్షల నిధులు దుర్వినియోగం చేశారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాల యంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెల్లటూరు ఛానల్‌పై చినపులివర్రు చప్టా వద్ద నుండి ఐలవరం వరకు ఏడు పనులుగా గుర్తించి రూ.60లక్షలు అంచనా వేశారని, దీనికిగాను రూ.41.56లక్షలు పనిచేసినట్లు కూలీలకు జమ చేశారని తెలిపారు. 17132 పనిదినాలకు 3325మంది పని చేసే నట్లుగా నమోదు చేశారని అన్నారు. భట్టిప్రోలు మెయిన్ డ్రైన్, అద్దేపల్లి మురుగు కాలువలకు సంబంధించిన ఆరు పనులను గుర్తించి రూ.43.78లక్షలు అంచనా రూపొం దించగా దానికి గాను 7936 పని దినాలు చేయాల్సి ఉండగా 1683 పని దినాలు చేసినట్లు నమోదు చేశారని అన్నారు. దీనికిగాను రూ.18.21లక్షలు చెల్లించినట్లు తెలిపారు. మొత్తం 13పనులకు రూ.1.04కోట్లను అంచనా వెయ్యగా దానిలో రూ.59.79లక్షలు ఎలాంటి పనులు చేపట్టకుండానే అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు స్వాహా చేశారని ఆరోపించారు. ఫోన్ నెంబర్లను ట్రాప్ చేసి సమాచారాన్ని చేపట్టల్సిన హక్కు ఎవరికీ లేదని తెలిపారు. దీనిపై తగిన ఆధారాలతో మాజీ మంత్రి ఆనందబాబుతో కలిసి మరో రెండు రోజుల్లో సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యతలపై చర్యలు తీసుకునేవరకు టిడిపి పోరాడు తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి కుక్కల వెంకటేశ్వరరావు, నాయకులు ఎడ్ల జయశీలరావు, కనపర్తి సుందర్రావు, సయ్యద్ సిరాజుద్దీన్, ఎర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, అతిన బసవ పున్నయ్య, లెనిన్ ఉన్నారు.



శాఖామార దినోత్సవంలో వివిధ వేషధారణలో చిన్నారులు

మౌంట్‌పోర్టు పాఠశాల్లో వెజిటేబుల్స్ డే

ప్రజాశక్తి - రేపల్లె

మౌంట్ పోర్టు పాఠశాల నందు వెజిటేబుల్స్ డే గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన కూరగాయలను, ఆకుకూరలను సేకరించి పాఠశాల యందు చిన్నచిన్న స్టాల్స్ ఏర్పాటు చేశారు. వివిధ రకాలైన కూరగాయలు, వాటి ప్రాముఖ్య తను సాంస్కృతిక, సృజనాత్మక ఆకృతులతలతో అందరికి వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అందరూ వివిధ రకాలైన జంక్ ఫుడ్‌లకు అలవాటు పడి అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. మనం తినే ఆహారంలో ఎక్కువగా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు తీసుకోవటం ద్వారా మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండవచ్చని సూచించారు. తల్లి దండ్రులు, పాటశాల విద్యార్థులు కూరగాయల స్టాల్స్ లను సందర్శించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జాన్ పాల్ పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ కర్ర అపర్ణ

ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని స్థానిక రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గ్రాండ్ పేరెంట్స్ డే కరస్పాండెంట్ కుర్ర అపర్ణ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యలతో పాఠశాల ప్రాంగణం గురు వారం కళకళలాడింది. దీనితో పాటుగా చిన్నారుల సాంస్కృ తిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలకు విచ్చేసిన విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ కి ఆటలు, వినోద భరితమైన కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ఇచ్చారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కుర్ర అపర్ణ మాట్లాడుతూ నేటి తరంలో కనుమరుగవు తున్న బంధాలను దృఢ పర్చుకునేలా తమ పాఠశాల విద్యార్థులకు, విద్యాబుద్ధులు నేర్పించడమే తమ లక్ష్యమని అన్నారు. ముందు తరాలు, వాటి మూల కారకులైన అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యలకు ఎలా మెలగాలో విద్యార్థులకు గుర్తు చేసినట్లు తెలిపారు. తాతా, మామల దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ మహేష్ పాల్గొన్నారు.

గుంటూరులో వ్యవసాయ సదస్సు

ప్రజాశక్తి-పర్చూరు

ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై అగ్రి టెక్ 2023సదస్సు, ప్రదర్శన గుంటూరు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లాం ఫారం ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖ సంయుక్తంగా అగ్రి టెక్ 2023ను యూనివర్సిటీ ప్రాంగణంలో ఈనెల 3నుండి 5వరకు నిర్వహిస్తున్నట్లు ఎడిఎ ఎస్ మోహనరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రి టెక్ 2023 కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. వివిధ ఆధునిక యంత్ర పరికరాల ప్రదర్శన నిర్వహిస్తారని తెలిపారు.

నేడు యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

యుటిఎఫ్ మండల నూతల కౌన్సిల్ సమావేశం స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో సాయంత్రం 4గంటలకు జరుగుతుందని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ మస్తాన్‌వలి, ఎస్ ఇమానియేలు తెలిపారు. ఉపాధ్యాయులంతా హాజరు కావాలని కోరారు.

స్మార్ట్‌వర్క్‌తోనే ఆశాజనక ఫలితాలు

ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కేవలం హార్డ్ వర్క్ చేసినంత మాత్రాన విజయం వరించిందని, హార్డ్ వర్క్ తో పాటు స్మార్ట్ వర్క్ జోడిస్తే దాని ఫలితాలు అనేక రెట్లు ఆశాజనకంగా ఉంటాయని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. విద్యార్థులకు సమిష్టితత్వం అనేది క్రీడల ద్వారా అలవడుతుందని చెప్పారు. బాపట్ల అగ్రికల్చర్ కళాశాలలోని ఆడిటోరియంలో గురువారం జరిగిన "మొదటి ఫేజ్ ఆంగ్రూ ఇంటర్ కాలేజియేట్ స్పోర్ట్స్, గేమ్స్, కల్చరల్, లిటరరీ మీట్ 2023-24 వాల్డిక్టరీ ఫంక్షన్" లో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాపట్ల అగ్రికల్చర్ కళాశాలలో నవంబర్ 28 నుండి 30 వరకు జరిగిన మొదటి మీట్ లో మొత్తం 18 కళాశాలల నుండి 402 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రీడాపోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా ఎస్పీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కావలసిన మెళకువలు, గొప్ప వ్యక్తిత్వం అలవడతాయన్నారు. క్రీడల్లో సమిష్టిగా లక్ష్యాలను ఛేదించినప్పుడు టీం స్పిరిట్ చేకూరుతుందని, ఇది భవిష్యత్తులో అనేక విజయాలకు దోహదపడుతుందని తెలిపారు.



మాట్లాడుతున్న ఎస్పీ వకుల్‌జిందాల్

ఒక కళాశాల నుండి ఇతర కళాశాలలకు వచ్చి క్రీడలలో పాల్గొనడం వలన కొత్త వ్యక్తులు పరిచయం అవుతారని, వారితో మాట్లాడటం వలన సమాజం పట్ల అవగాహన ఏర్పడుతుందన్నారు. అపజయం విజయానికి తొలిమెట్టు అని గ్రహించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్పీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీన్ అఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ పి. సాంబశివరావు, అగ్రికల్చర్ డీన్ డాక్టర్ జి. కరుణ సాగర్, కంట్రోలర్ అఫ్ ఎక్సమినేషన్స్ డాక్టర్ పి. సుధాకర్, బాపట్ల డాక్టర్ ఎన్జీఆర్ సీఏఇ అసోసియేట్ డీన్ డి.డి.స్మిత్, వై. రాధ, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్య నారాయణ, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సుబ్బరామన్న

సంస్మరణ సభ ఏర్పాట్ల పరిశీలన

- పరిశీలించిన ఎంపీ మాగుంట - నేడు సుబ్బరామరెడ్డి వర్ధంతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత మాగుంట సుబ్బరామరెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే సంస్మరణ సభ, ఉచిత వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమాల ఏర్పాట్లను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పరిశీలించారు. తొలుత సంస్మరణ సభ జరిగే స్థలాన్ని, ఉచిత వైద్య శిబిరం నిర్వహించే ప్రాంతాన్ని ఎంపి మాగుంట సందర్శించి పలు సూచనలు చేశారు. అన్నదాన కార్యక్రమానికి మిఠాయిలు, ఇతర వంట పదార్థాలు చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించిన ఎంపి మాగుంట స్వయంగా గరిట చేతబట్టి కొద్ది సేపు వంట చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తమ అన్న, ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత సుబ్బరామరెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో సంస్మరణ సభ, ఉచిత వైద్య శిబిరం జరుగుతుందన్నారు. సంస్మరణ సభలో జిల్లాలోని ప్రజాప్రతినిధులతో పాటు, అధి



వంటలను పరిశీలిస్తున్న ఎంపీ మాగుంట

కారులు పాల్గొంటారన్నారు. వైద్య శిబిరంలో జిల్లాలోని ప్రజలతో పాటు ఒంగోలు నగర ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అనంతరం జరిగే అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ బెల్లం సత్యనారాయణ, ఆత్మకూరి బ్రహ్మయ్య, శిరిగిరి రంగారావు, కుర్రా ప్రసాద్ బాబు, మాజీ కాయర్ బోర్డు మెంబర్ కెవిపిఎస్ రత్నరాజు, షేక్ అన్వర్ బాషా, డాక్టర్ ఎం.హర్షప్రీతమ్ దేవ్‌కుమార్, ఒంగోలు డిఎస్‌పి నారాయణ స్వామిరెడ్డి పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ లేని ఆస్పత్రులపై కఠినచర్యలు

డిఎంహెచ్‌ఓ విజయమ్మ

ప్రజాశక్తి-బాపట్ల

జిల్లాలో ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ నియమ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోని ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినికల్ ల్యాబ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎస్ విజయమ్మ హెచ్చరించారు. గురువారం జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ అమలు నిర్వహణలో భాగంగా బాపట్ల పట్టణంలో పలు లేబరేటరీలు, ప్రైవేటు వైద్యశాలలు, ప్రైవేటు దంత వైద్యశాలల జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి టి.వెంకటేశ్వర్లుతో కలిసి విజయమ్మ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. బాపట్ల పాత బస్టాండ్, ఏజి కాలేజీ రోడ్డులో అమర్ లాబ్స్, శ్రీనివాసా ల్యాబ్స్, పాత బస్టాండ్ సెంటర్‌లో అశ్విని ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ సెంటర్, గడియారం స్తంభం ప్రాంతంలో అశ్విని దంత వైద్యశాల, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ నిబంధనలు సక్రమంగా పాటించడం లేదని తెలిపారు. యాక్ట్ ప్రకారం కొన్నిటికి రిజిస్ట్రేషన్ లేదన్నారు. మరికొన్నింటిలో రిజిస్ట్రేషన్ ఎక్స్ పైరీ గడువు ముగిసినా రెన్యువల్స్ చేయించలేదని తెలిపారు. రిజిస్ట్రేషన్ లేదా రెన్యువల్స్ చేయించని సంస్థలపై చట్టం ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.

మాది చేతల ప్రభుత్వం

- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని - నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తమది మాటలు ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక తొమ్మిదో డివిజన్ కొప్పోలు నుంచి గుత్తికొండవారిపాలెం వెళ్లేందుకు పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు ఫేజ్-2లో సుమారు రూ.8 కోట్లతో కొప్పోలు సమీపంలో నిర్మించిన హైలెవల్ బ్రిడ్జిని గురువారం బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. తొమ్మిదో డివిజన్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తొమ్మిదో డివిజన్ పరిధిలో తమ ప్రభుత్వం వచ్చిన తరువాత సుమారు రూ.ఆరు కోట్ల వ్యయంతో రోడ్లు, కాల్వలు నిర్మించామని తెలిపారు. రూ.1.40 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం చేశామని చెప్పారు. ఇందిరమ్మ కాలనీ, ఇందిరా కాలనీలు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఉన్నప్పుడు ఏర్పాటయ్యాయి కాబట్టి గత తెలుగుదేశం పార్టీ హయాంలో ఆయా కాలనీలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చాకనే ఆరెండు కాలనీలలో మౌళిక వసతులు



హైలెవల్ బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

కల్పించడం జరిగిందన్నారు. నగరంలో చేపట్టిన 33బై11కెవి అండర్ గ్రౌండ్ విద్యుత్తు పైప్‌లైన్ పనుల వల్ల తెలుగుదేశం పార్టీకి చెందిన వారే ఎక్కువ లాభపడ్డారని వివరించారు. ఎన్నికలప్పుడు తప్ప నగర అభివృద్ధి విషయంలో తాను ఎన్నడూ రాజకీయాలు చేయలేదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నేతలు అర్థం పర్థంలేని ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. పోతురాజు కాలువపైన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల ఒంగోలు, కొత్తపట్నం మండలాలకు చెందిన ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పారు. రవాణా సదుపాయాలు మెరుగు పడతాయని వివరించారు. నగరంలో జరిగే అభివృద్ధి పనులను ప్రజలంతా గమనించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, ఇంజినీర్ జానీ బాషా, తొమ్మిదో డివిజన్ కార్పొరేటర్ వెన్నపూస శోభారాణి, వైసిపి నగర కన్వీనర్ కటారి శంకర్, కార్పొరేటర్లు ఈదర వెంకట సురేష్‌బాబు, వైసిపి నాయకులు వెన్నపూస వెంకటేశ్వరరెడ్డి, ఒంగోలు మండల ఎంపిపి మల్లిఖార్జునరెడ్డి పాల్గొన్నారు.

రూ.కోటి వ్యయంతో డ్రెయినేజీ నిర్మాణం

తొమ్మిదో డివిజన్ ఇందిరమ్మ కాలనీ నుంచి గుత్తికొండవారిపాలెం వరకు రూ.1కోటి వ్యయంతో నిర్మించనున్న డ్రెయినేజీ పనులకు స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు.

షాధీఖానా నిర్మాణ పనులు పరిశీలన

ఊరచెరువులో నిర్మాణంలో ఉన్న షాధీఖానా పనులను ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత కాంట్రాక్టర్‌ను అడిగితెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట వైసిపి ముస్లిం, మైనార్టీ నాయకులు సయ్యద్ జలీల్, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

సచివాలయాల్లో కమిషనర్ పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు గురువారం నగరంలోని వంటవారికాలనీ, కొప్పోలు సచివాలయాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టీలు, మూమెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. సచివాలయాలకు వస్తున్న ప్రజలతో



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్


మాట్లాడారు. సచివాలయాలకు వచ్చే ప్రజలతో గౌరవంగా మాట్లాడాలని, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కమిషనర్ వెంకటేశ్వరరావు వెంట కార్పొరేటర్లు బేతంశెట్టి శైలజ, బెంగళూరు నర్సయ్య, తదితరులు ఉన్నారు.

సమర్థవంతంగా పాలసేకరణ కేంద్రాల నిర్వహణ

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పాలసేకరణ కేంద్రాలు సమర్థవంతంగా నడిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. జగనన్న పాలవెల్లువ పథకం అమలు తీరుపై అనుబంధశాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అమూల్ సంస్థ భాగస్వామ్యంతో ప్రారంభించిన పాల సేకరణ కేంద్రాలలో ఉత్పత్తి మరింత పెరిగేలా చూడాలని అధికారులకు కలెక్టర్ మార్గ నిర్దేశం చేశారు. బాపట్లలోని ఐదు మండలాలలో పాల ఉత్పత్తి సహకార సంఘాలు 38 ఉండగా 232 మంది పాల ఉత్పత్తిదారులు సంఘాలలో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. ఒక్కొక్క సంఘం పరిధిలో ఒక పాల సేకరణ కేంద్రం నడుస్తుందన్నారు. ప్రస్తుతం 19 పాల సేకరణ కేంద్రాలు మనుగడలో ఉన్నాయన్నారు. వీటి ద్వారా ప్రతిరోజు 1,521 లీటర్లు సేకరిస్తున్నట్లు చెప్పారు. మిగిలిన సంఘాలలోని సభ్యులు ఆయా కేంద్రాలకు రాకపోవడంతో మూతపడ్డాయన్నారు. మూతపడిన 19 కేంద్రాలను పది రోజుల్లో ప్రారంభించాలని, సంఘాలను మనుగడలోకి తీసుకురావాలని అధికారులను హెచ్చరించారు. ఇందుకోసం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

1,800 గేదెలను వివిధ పథకాల ద్వారా లబ్దిదారులకు మంజూరు చేయాలన్నారు. ప్రస్తుతం నడుస్తున్న పాల సేకరణ కేంద్రాలలో సగటున 160 లీటర్లు సేకరించవలసి నిబంధనలు ఉన్నాయన్నారు. వాటిలో కేవలం 80 లీటర్లు రాకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. రైతుల ఆదాయం గణనీయంగా పెరగాలంటే పాల ఉత్పత్తి అధికం కావాలని కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. అధికారుల పర్యవేక్షణ కొరవడంతోనే పాల సేకరణ కేంద్రాలు మూతపడ్డాయన్నారు. కేంద్రాలలోని యంత్రాలకు చిన్న చిన్న మరమ్మత్తులు కూడా చేయలేకపోవడం ఏమిటని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలోని సమస్యలను అధికారులు పరిష్కరించలేకపోతే ఏలా అంటూ మందలించారు. అద్దంకి మండలంలో 21 కేంద్రాలు ప్రారంభించగా, 11 మాత్రమే పని చేస్తున్నాయన్నారు. మార్టూరులో ఒకటి, జె.పంగులూరులో మరొకటి, మిగిలినవి బల్లికురవ, కొరిశపాడులో మూతపడటంతో సంబంధిత శాఖల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో పి డి సి సి బ్యాంక్ ద్వారా 128 మందికి షార్ట్ టర్మ్ రుణాల కింద రూ.51.20 లక్షలు, లాంగ్ టర్మ్ రుణాల కింద మరో 20 మందికి రుణాలు ఇచ్చినప్పటికీ పురోగతి సాధించిన పోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. సంబంధిత శాఖల అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీవోల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. యంత్రాలు మరమ్మత్తులు చేయకపోవడంతో ఒంగోలు డెయిరీ డెవలప్మెంట్ అధికారులతో ఆయన ఫోన్లోనే మాట్లాడారు. తక్షణమే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, సహకార శాఖ అధికారి రామారావు, డి.ఆర్.డి.ఏ. పీడీ అర్జున్ రావు, ఎల్ డి ఎం శివకష్ణ, అమూల్ సంస్థ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, పీడీసీసీ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.